



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 195 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 26 మార్చి 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## మోదీ మార్క్ రంజాన్ తోఫా



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ముస్లింలు జరుపుకొనే అతి పెద్ద పండుగ.. రంజాన్. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను పాటించిన అనంతరం భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈ నెల 1వ తేదీన నెలవంక కనిపించడంతో ఈ పండగ సందడి ఆరంభమైంది. ఉపవాస దీక్షలు మొదలయ్యాయి. చంద్ర దర్శనం తరువాతే.. ముస్లింలు నెల రోజుల కాలాన్ని లెక్కించడానికి క్యాలెండర్‌కు బదులుగా చంద్రుడిని ఆధారంగా తీసుకుంటారు. నెలవంక దర్శనంతో ఆరంభం అయ్యే రంజాన్ ఉపవాస దీక్షలను మళ్లీ.. చంద్ర దర్శనం తరువాతే ముగిస్తారు. ఆ మరుసటి

మిగతా 2

## అస్సాంలో ఇంటర్ పరీక్షలు రద్దు




**అస్సాం :** విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే అస్సాంలో మాత్రం ఇంటర్ పరీక్షలను రద్దు చేస్తూ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. పరీక్షల కొత్త షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని సంబంధించి తదుపరి చర్యలను సోమవారం జరిగే బోర్డు సమావేశంలో నిర్ణయిస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రనోజ్ పెగు స్పష్టం చేశారు. పరీక్షల రద్దుకు కారణం.. అస్సాంలో ప్రశ్నపత్రాల లీకేజ్ వ్యవహారం ప్రభుత్వాన్ని కుదిపేస్తోంది. గత వారం అస్సాంలోని బార్పేట జిల్లాలో 9వ తరగతి ఇంగ్లీష్ వార్షిక పరీక్ష

మిగతా 2






## విధ్వంసం నుంచి వికాసం వైపు

- మాట ఇచ్చినట్టే మంచి పాలన
- ఏప్రిల్ తొలి వారంలో మెగా డీఎస్సీ
- 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం
- ఉద్యోగులకు గత ప్రభుత్వ బకాయి
- రూ.7,230 కోట్లు చెల్లించాం
- ప్రతి అధికారి బాధ్యతగా, గౌరవభావంతో
- పథకాలు అందించాలి
- వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్..
- 15% వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047
- గంజాయి, రౌడీయిజం కట్టడికి ఎస్పీలతో సమన్వయం
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం జరిగిన కలెక్టర్ల సదస్సులో, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, ఇప్పుడు అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు.**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలోపెట్టి, పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తొమ్మిది నెలలుగా మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అవుతుందని తెలిపారు. మంగళవారం సచివాలయంలో జరిగిన మూడో విడత కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. "గత ప్రభుత్వం విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లింది. జరిగిన నష్టాన్ని అధిగమించి రాష్ట్రం అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయండి." అని కలెక్టర్లకు ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని నిర్దేశించారు. "ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వత ముద్ర వేస్తాయి." అని కలెక్టర్లను ఉద్దేశించి సీఎం అన్నారు. 26

మిగతా 2

## జనసేనలో అసంతృప్తి

### గ్రౌండ్ లెవిల్‌లో గడబిడ!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి కట్టి వైసీపీని అధికారంలోకి రాకుండా చేసిన జనసేన పార్టీ.. ప్రస్తుతం పాలనలో కీలక భూమిక పోషిస్తున్న విషయం తెలిసిందే. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. ఉప ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు. నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌లు మంత్రులుగా వున్నారు. ఇతర 21 మంది ఎమ్మెల్యేల్లో 18 మంది సాధారణ ఎమ్మెల్యేలుగా వ్యవహరిస్తున్నారు. అయితే.. పది నెలలు గడిచిపోయిన నేపథ్యంలో తాజాగా వారి బాధలు పార్టీకి విన్నవించుకున్నారు. నియోజకవర్గాల్లో తమ మాటకు విలువ లేకుండా పోయిందని జనసేన మెజారిటీ ఎమ్మెల్యేలు ముక్త కం ఠంతో చెప్పడం గమనార్హం. అంతేకాదు.. టీడీపీ నాయకులు తమను ఓవర్ టేక్ చేసేస్తున్నారని.. తాము చిన్న పనిచెప్పినా.. కలెక్టర్ నుంచి బిల్లు కలెక్టర్ వరకు ఎవరూ లెక్క

మిగతా 2

## పిఠాపురం అడ్డా ఎవరిది?

### వర్మ సరికొత్త వ్యూహం !



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్**

పిఠాపురం జనసేన అడ్డా అని ఇటీవల కాలంలో జనసేన నేతలు సగర్వంగా ప్రకటించారు. పవన్ కి ఈ నియోజకవర్గం శాశ్వతం అన్నట్లుగానే వారి మాటలు ఉన్నాయి. నిజానికి 2024 ఎన్నికల్లో చివరి సమయంలో పవన్ పిఠాపురాన్ని ఎంచుకున్నారు. ఒక్క చాన్సే కదా అనుకుని టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే అయిన ఎస్వీఎస్ ఎన్ వర్మ ఆయనకు మద్దతుగా నిలిచారు. ఇండిపెండెంట్ గా గెలవగలిగే బలం వర్మకు ఉందని 2014 ఎన్నికలు నిరూపించాయి. కానీ పొత్తు ధర్మం టీడీపీ అంటే విధేయత చంద్రబాబు లోకేష్ పట్ల ఉన్న అభిమానం వంటి వాటికి కట్టుబడి వర్మ జనసేన విజయానికి మనస్ఫూర్తిగా సహకరించారు అని ఆయన అనుచరులు అంటున్నారు. అయితే పిఠాపురంలో పవన్ గెలిచాక రాజకీయ లెక్కలు మారిపోయాయి. అక్కడ బలంగా

మిగతా 2

## వైసీపీలో విభీషణులు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** విభీషణుడు! రాక్షస కూటమిలో ఉండి కూడా.. న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన వాడిగా పేరొందాడు. రామాయణంలో పెద్ద ప్రత్యేక పాత్ర లేకపోయినా.. సీతమ్మను చెరబట్టిన రావణాసురుడి సోదరుడిగా ఉండలేనన్న ఒకే ఒక్క మాటతో బయటకు వచ్చి.. అంతకుమించిన గుర్తింపు పొందాడు విభీషణుడు. ఇలాంటి విభీషణులు రాజకీయాల్లోనూ ఉన్నారు. అయితే.. వారు... నాటి విభీషణుడి మాదిరిగా ధైర్యం చేయలేరు.. పార్టీని వదల్లేరు అంతే తేడా. కానీ, ఫక్తు.. సొంత పార్టీలోనే ఉన్నా.. తప్పును తప్పని చెప్పడంలో మాత్రం విభీషణుడికి ఏమాత్రం తక్కువ కాదు. ఇలాంటివారు వైసీపీలో పదుల సంఖ్యలో ఉన్నారంటే ఆశ్చర్యం వేస్తుంది. టీడీపీ నాయకులు ఆరోపిస్తు న్నట్టు వైసీపీ అరాచక పార్టీ అయితే.. ఆ పార్టీలో ఉన్న కొందరు నాయకులు నిజంగానే విభీషణులు. వీరిపై అవినీతి మరకలు లేవు. అక్రమాల మచ్చలు కూడా లేవు. ఆశ్చర్యం

మిగతా 2

## అర్హులందరికీ ప్రభుత్వ ఇళ్లు మంజూరు



### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద అదనపు నిధులు మంజూరు

### నగరంలో 1054 మందికి కోటి 51 లక్షలు అందచేత

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ వారి సొంతింటి కలను నెరవేర్చాలని తమ కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనంగా మంజూరైన నిధులను మంగళవారం సాయంత్రం తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద 1054 మంది లబ్ధిదారులకు రూ. 1,51,27,500లను కూటమి నాయకులతో కలిసి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణం కోసం ఎస్సీలకు అదనంగా రూ. 50,000, ఎస్టీలకు రూ. 75,000 మరియు నేత కార్మికులకు రూ. 50,000 లను ప్రభుత్వం అదనంగా కేటాయించిందన్నారు. గతంలో లక్షా 80 వేలు ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం అదనంగా 50 వేలు కలిపి మొత్తం 2.30 లక్షలు అర్హులకు అందించడం జరుగుతోందన్నారు. మురికివాడలు అనధికార నివాసితులకు నాణ్యమైన గృహాలను అందించడానికి

మిగతా 2

## ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యా యత్నంపై విచారణ జరపాలి

### లైంగికంగా వేధించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం

### న్యాయం జరిగే వరకు బాధిత యువతికి అండగా ఉంటాం : మాజీ ఎంపీ భరత్




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఒక ఫార్మసీ కాలేజీలో చదువుతూ నగరంలోని ఒక హాస్పిటల్లో ఇంటర్న్‌షిప్పు చేస్తున్న విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. లైంగిక వేధింపులకు పాల్పడిన డాక్టర్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాసన్నగూడెంకి చెందిన ఒక విద్యార్థిని వికాస్ ఫార్మసీ కాలేజీలో బి ఫార్మసీ చదువుతూ, చివరి సంవత్సరం కావడంతో స్థానిక ప్రయివేటు హాస్పిటల్‌లో

మిగతా 2

## పాస్టర్ ప్రవీణ్ మరణంపై దర్యాప్తు జరిపించాలి

### వాస్తవాలేమిటో పోలీసులు నిగ్గుతేల్చాలి

### మాజీ ఎంపీ మార్గాని భరత్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి వాస్తవాలేమిటో నిగ్గుతేల్చాలని మాజీ ఎంపీ మార్గాని భరత్

మిగతా 2




## కూటమికి వైసీపీ మరో షాక్..?

### వైజాగ్ లోనూ కడప ఫార్ములా..!

**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం 9 నెలల పాలన పూర్తి చేసుకుంటోంది. అదే సమయంలో విపక్ష వైసీపీపై పూర్తి ఆధిపత్యం చెలాయించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## జవాబుదారీతనం కావాలి

ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో కాలిన నోట్ల కట్టల ఉదంతం అవినీతిని మరోసారి చర్చనీయాంశం చేసింది. ఈ అంశం పార్లమెంట్‌నూ కుదిపేసింది. ఆయన నివాసంలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ కట్టల ఉదంతం వెలుగుచూసినప్పటి నుంచి సుప్రీంకోర్టు చూపిన చొరవ, పారదర్శకంగా వ్యవహరిస్తూ త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం మంచిదే. కేంద్రంలో మోడీ నేతృత్వంలో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ రాజ్యాంగంలోని అన్ని వ్యవస్థలనూ నీరుగార్చేందుకు, పరివార్ చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు బహిరంగ రహస్యమే. అందుకోసం ప్రలోభపెట్టడం, పదవీ విరమణ తరువాత కీలక పదవుల్లో నియమించడం తదితర అనేక టక్కుటమార విద్యలు ప్రదర్శించడంలో గత రికార్డులన్నింటినీ తిరగరాసింది. అందువల్లే అనేక వివాదాస్పద అంశాల్లో కేంద్ర ప్రభుత్వానికి, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు అనుకూలంగా తీర్పులొచ్చాయనే విమర్శలూ ఉన్నాయి. ఈ ఉదంతంతో తనకూ, తన కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని, అప్రతిష్టపాలు చేసేందుకు చేసిన కుట్ర అని జస్టిస్ వర్మ చెబుతున్నారు. న్యాయమూర్తి లేని సమయంలో స్టోర్ రూమ్‌కు నిప్పుపెట్టి ఆయనను చిక్కుల్లో పడేసే కుట్ర అన్న దాంట్లో నిజమెంతున్నా, ఆ డబ్బు అక్కడికి ఎలా వచ్చింది? ఇందులో ఎవరెవరిది బాధ్యత అన్న అంశాలను తేల్చాలి. గతంలోనూ ఇలాంటి ఉదంతాలు బయటపడినప్పటికీ%% సిజెఐ, కొలీజియం స్పందించిన తీరు పారదర్శకంగానే ఉంది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదిక తెప్పించుకోవడంతోపాటు న్యాయపరమైన విధులన్నింటినీ నిలిపివేయాలని కొలీజియం నిర్ణయించింది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు తిప్పి పంపాలన్న ఆదేశం వివాదాస్పదమవుతోంది. అవినీతి పరులను పంపించడానికి తమ హైకోర్టు డంపింగ్ యార్డు కాదంటూ అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ (ఎహెచ్‌సిబిఎ) చేసిన వ్యాఖ్య తీవ్రమైనది. న్యాయవ్యవస్థ ప్రజా విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మ ఇచ్చిన అన్ని తీర్పులనూ సమీక్షించాలని ఎహెచ్‌సిబిఎ చేస్తున్న డిమాండ్‌నూ పరిగణనలోకి తీసుకోవాలి. సిఎఎ వ్యతిరేక నిరసనలు, మీడియా స్వేచ్ఛపై పరిమితులు, ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు, యుపిలో బిజెపి నేత అవినీతి తదితర అంశాల్లో నిష్పాక్షికంగా, న్యాయబద్ధంగా తీర్పులివ్వకుండా రాజకీయ ప్రభావంతో ప్రభుత్వ ఎజెండాకు అనుకూలంగా జస్టిస్ వర్మ తీర్పులిచ్చారనే విమర్శలున్నాయి. అయితే, ఇదే అదనుగా కేంద్రం, గోడీ మీడియా కొలీజియం వ్యవస్థను అప్రతిష్ట పాలు చేసి, తాము అనుకున్న విధంగా నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్‌జెఎసి) ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించే ప్రమాదముంది. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం నుంచి చీఫ్ జస్టిస్‌ను తప్పించి, తను అనుకున్న వారిని నియమించుకున్నట్టుగానే న్యాయ వ్యవస్థను చెప్పుచేతల్లోకి తీసుకునే దుర్మార్గమిది. మోడీ అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇందుకు ప్రయత్నం జరగ్గా, దానిని కొట్టివేయడం ద్వారా సుప్రీంకోర్టు కొలీజియం వ్యవస్థను నిలబెట్టుకుంది. బిజెపి పెద్దలు, న్యాయశాఖ మంత్రులు, రాజ్యసభ ఛైర్మన్ ఇప్పటికీ పలు సందర్భాల్లో ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండేవిధంగా రూపొందించిన ఎన్‌జెఎసిని కీర్తిస్తుంటారు. తమకు నచ్చినవారిని కొలీజియం సిఫార్సు చేస్తే ఆ నియామకాలకు మోకాలడ్డుతున్న తీరును ఇప్పటికే చూస్తున్నాం. ఇక ఎన్‌జెఎసి గాని వస్తే పారదర్శకతకు పాతర వేసే ప్రమాదమే అధికం. నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, జస్టిస్ వర్మను అభిశంసించాలని పార్లమెంటులో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. రాజ్యానికి సంబంధించిన ప్రధాన అంశాలనూ, పరిధులనూ నిర్ణయించే గొప్ప అధికారం రాజ్యాంగం ద్వారా సంతరించుకున్న న్యాయ వ్యవస్థ పూర్తి జవాబుదారీతనంగా, పారదర్శకంగా ఉండాల్సిందే. రాజ్యాంగ సంరక్షకుడిగా, ప్రాథమిక హక్కుల రక్షకుడిగా న్యాయ వ్యవస్థ ఉండాలన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వ్యాఖ్యలు నిజమైనప్పుడే జ్యుడీషియరీపై ప్రజల్లో సడలుతున్న నమ్మకాన్ని పునరుద్ధరించడం సాధ్యమవుతుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## మోదీ మార్క్ రంజాన్ తోఫా

రోజే పండగను జరుపుకొంటారు. నెల రోజుల తరువాత కూడా చంద్రుడు కనిపించకపోతే- మరో రోజు ఉపవాస దీక్షలను కొనసాగిస్తారు. లక్ష కోట్ల కంపెనీలకు అధిపతి సంచలనం మోదీ సహా.. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఇదివరకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థనలు ఫలించాలని.. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో చేసే ప్రార్థనలు ఫలించాలని, ఆ అల్లా దయతో అందరికీ మంచి జరగాలంటూ అభిలాషించారు. మార్కెట్లన్నీ కళకళలాడాయి. షాపులు రద్దీగా మారాయి. కొనుగోలుదారులతో క్రిక్కిరిసిపోయాయి. చార్మినార్, పరిసర ప్రాంతాల్లో ఈద్ కోలాహలం కనిపించింది. జాతరను తలపించింది. జుమా మసీదును విద్యుద్దీపాలతో అలంకరించారు. రంజాన్ ప్రార్థనల కోసం ఛాదర్లను పరిచారు. షామియానాలను. ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించడానికి షామియానాలను వేశారు. అక్కడి ఏర్పాట్లన్నీ కూడా చురుగ్గా పూర్తయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఇక దేశం మొత్తం కూడా రంజాన్ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడానికి సన్నద్ధమౌతోంది. 32 లక్షల మంది పేద ముస్లింలకు.. రంజాన్ పండగను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా 32 లక్షల మంది పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరుతో ఈ కిట్లకు సొగత్-ఇ-మోదీ అని పేరు పెట్టారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన రంజాన్ తోఫాను పోలి ఉంటాయి ఈ కిట్స్. జేపీ మైనారిటీ వింగ్.. బీజేపీ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో ఈ కిట్ల పంపిణీ కొనసాగుతుంది. ఈ నెల 31న ఈద్ జరుపుకునే అవకాశం ఉన్నందున.. ఆ రోజున దేశంలోని 32 లక్షల మంది పేద ముస్లిం కుటుంబాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరుతో బహుమతులు అందజేస్తామని బీజేపీ మైనారిటీ వింగ్ జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ తెలిపారు. సొగత్-ఎ-మోదీ.. జిల్లా స్థాయిలో సొగత్-ఎ-మోదీ కిట్లను పంపిణీ చేయడంతో పాటు ఈద్ మిలన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు బీజేపీ మైనారిటీ ఫ్రంట్ వెల్లడించింది. ఈ కిట్లను పంపిణీ చేయడానికి 32,000 మంది పార్టీ కార్యకర్తల సేవలను వినియోగించుకోనుంది బీజేపీ అధిష్ఠానం. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అనే సందేశాన్ని వ్యాప్తి చేయడంలో భాగంగా దీన్ని నిర్వహించనున్నట్లు జమాల్ సిద్ధిఖీ చెప్పారు.

## అస్సాంలో ఇంటర్ పరీక్షలు రద్దు

ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో లీక్ కావడంతో దానిని రద్దు చేశారు. ఈ క్రమంలోనే ఇంటర్మీడియట్ పరీక్షల ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం తీవ్రదుమారం రేపింది. మార్చి 21వ తేదీన జరగాల్సిన ఇంటర్ మొదటి సంవత్సరం లెక్కల పేపర్ లీక్ అయింది. ఈ వ్యవహారం బయటకు రావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా పరీక్షలన్నింటినీ రద్దు చేసింది. దీంతో మార్చి 24 నుంచి ఈ నెల 29 వరకు జరిగే మొత్తం 36 సబ్జెక్టుల పరీక్షలన్నిటినీ రద్దు చేసినట్లు విద్యా శాఖ మంత్రి రనోజ్ పెగు ప్రకటించారు. %శూశ్రీంశీ =ముం% ఏడు బంతులతో.. ఓవర్‌నైట్ స్టార్: టీమిండియా మాజీకి డెడికేట్ ఈ లీక్ ఇష్యూలో 10 జిల్లాల్లోని 15 ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా నిబంధనలను ఉల్లంఘించినందుకు మరో మూడు పాఠశాలలపై కూడా చర్యలకు ఆదేశించినట్లు మంత్రి పెగు తెలిపారు. ఆయా పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల అడ్మిషన్లను కూడా నిషేధించినట్లు వెల్లడించారు. ఇకపై ఎవరైనా లీకేజీలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు చేపట్టినట్టు చెప్పారు.

## వికాసం వైపు

జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. అన్నిశాఖల తీరుతెన్నులను ఈ సదస్సు తొలిరోజు ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

**ప్రతి పనినీ సమీక్షిస్తున్నాం :** "సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమమూ చివరిస్థాయి వరకు చేరాలి. ప్రతి అధికారీ బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనినీ సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల పై అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి."

**అభివృద్ధి, సంక్షేమంతోనే సంతోషం :** "16,347 టీచర్ పోస్టుల భర్తీ ఫైలుపైనే మొదటి సంతకం చేశాం. ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బందీగా నిర్వహించాలి. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్‌లో 10 సూత్రాలు రూపొందించాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయం వరకు ప్రణాళికలు ఉండాల్సిందే. ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఈ అప్పులు తీర్చాలి, వడ్డీలు కట్టాలి. రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటుచేసిన 204 అన్నా క్యాంటీన్లను కలెక్టర్లు సందర్శించాలి. పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పూర్తిచేస్తాం. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచలోనే బెస్ట్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తున్నాం. నక్కపల్లి స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. రూ.861 కోట్లతో 20,000 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. 95 శాతం పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేసుకునే వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాపల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి అసెంబ్లీ నియోకవర్గంలోనూ పదివేల రూఫ్‌టాప్ సోలార్ ప్యానళ్లు ఏర్పాటుచేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేశాం. రూ.4,000 కోట్లతో 40వేల పనులను పల్లె పండగ కింద ప్రారంభించాం. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15,000 అందిస్తాం. పీ4లో భాగంగా అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయనున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదాన్ని ముందుకు తీసుకొచ్చాం. అదనంగా లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు గిరిజన సంక్షేమంలో భాగంగా అరకు కాఫీని ప్రోత్సహించాలి. ఐదేళ్లలో అదనంగా లక్ష ఎకరాల్లో సాగు చేపట్టాలి.

**తాగునీరు లేదనే మాట రానీయొద్దు :** "ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు. వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో తాత్కాలిక కాల్‌సెంటర్లు ఏర్పాటు చేయాలి. మంచినీటి సమస్య ఎక్కడ తలెత్తినా రియల్‌టైంలో పర్యవేక్షించి పరిష్కరించాలి. చలివేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేయాలి. రాష్ట్రంలోని అన్ని చెక్‌డ్యామ్‌లకు మరమ్మతులు పూర్తి చేసుకోవాలి. ఉపాధి నిధులు సక్రమంగా వినియోగించుకుని పనులు చేయాలి. ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువ పని దినాలు కల్పించాలి. అటవీశాఖ కూడా ఉపాధి పథకాన్ని వినియోగించుకోవాలి."

**308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం :** "విజన్ అమల్లో రాజకీయ ఒత్తిళ్లు తలెత్తకుండా జిల్లాలకు స్థానికేతర అధికారులను ప్లానింగ్ బోర్డు చైర్మన్లుగా నియమించాం. జీఎస్డీపీ పెరుగుదల ద్వారా జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. వచ్చే ఏడాదికి 15% తగ్గకుండా జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్లు కృషిచేయాలి. వృద్ధిరేటు ఒక శాతం పెరిగితే రూ.15,000 కోట్ల ఆదాయం వస్తుంది. స్వర్ణాంధ్ర విజన్‌లో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది మన సంకల్పం."

**జనాభాను పెంచాలి :** "ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో రూ.7,230 కోట్లను 9 నెలల్లో చెల్లించాం. ఉద్యోగులకు అలవెన్సులు చెల్లించకుండా గత ప్రభుత్వం రూ.20,637 కోట్లు బకాయిలు పెట్టింది. పీ4 కార్యక్రమంలో అధికారులు భాగస్వామ్యం కావాలి. వడ్డెర సామాజికవర్గానికి క్వారీలు ఇవ్వాలని సంకల్పించాజ. చేనేతలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాష్ట్రంలో జనాభా పెరగాల్సిన అవసరముంది. రాష్ట్రంలో ప్రస్తుతం 1.5 శాతం జననాల రేటు ఉంది. దానిని పెంచాలి. 77 శాతం పెట్టుబడులు ప్రైవేటు రంగం నుంచి రాబోతున్నాయి. వాటి ద్వారా సంపద సృష్టించడమే కాకుండా, సంక్షేమాన్ని కూడా చేపట్టబోతున్నాం." అని తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు, మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు సురేశ్‌కుమార్, శశిభూషణ్‌కుమార్, పీయూష్‌కుమార్, మైనార్టీ సంక్షేమం శాఖ కార్యదర్శి హర్షవర్ధన్, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

**వ్యాధులతో జాగ్రత్త :** "సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైన నిధులను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధం. మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలి. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.50 లక్షల బోర్లను ముందుగానే ఫ్లష్ అవుట్ చేయించాలి. మంత్రుల కమిటీ నాణ్యమైన ఆహార సరఫరాపైనా దృష్టి సారించాలి."

**డెయిరీ-డ్వాక్రా అనుసంధానం :** "మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలి. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళ్తున్నాం. పర్యాటకంలో 20 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వయం సహాయక బృందాలను పాడి పరిశ్రమకు అనుసంధానం చేయాలి. డెయిరీ-డ్వాక్రా అనుసంధానంతో ఉత్తమ ఫలితాలుంటాయి. డెయిరీల్లో పాల సేకరణ బాధ్యతలను స్వయం సహాయక బృందాలకు అప్పగించాలి. వేసవిలో గ్రాసానికి ఇబ్బంది లేకుండా ఎండు గడ్డి, పచ్చి గడ్డి లభ్యతలో లోటు ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలి. పశుపోషణపై ఆసక్తి ఉన్న బీపీఎల్ కుటుంబానికి 2 ఆవులు లేదా గేదెలు రాయితీపై అందించాలి."

**థర్డ్ పార్టీతో ఆడిట్ :** "ఈ ఏడాది జూన్ 15 నుంచి ఈ నెల 19వరకు రాష్ట్రంలో మొత్తం 8.26 లక్షల ఫిర్యాదులు రాగా, ఇప్పటి వరకు 7.22 లక్షల ఫిర్యాదులు పరిష్కరించాం. ఫిర్యాదులను కేవలం రొటీన్ విధానంలో పరిష్కరించడం కాకుండా ఆ సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎక్కువ ఫిర్యాదులు వచ్చే శాఖలు మరింత దృష్టిపెట్టి పనిచేయాలి. సమస్యల పరిష్కారంపై థర్డ్‌పార్టీతో ఆడిట్ చేయించాలి. రాష్ట్రంలో వక్ఫ్ భూములు, ఆస్తుల ద్వారా ముస్లింలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలి. హజ్ యాత్రికులకు వచ్చే ఏడాది నుంచి గన్నవరంలోనే ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

**మహిళలకు పింక్ టాయిలెట్స్ :** బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు పింక్ టాయిలెట్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్లను మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి కోరారు. బహిరంగ ప్రదేశాల్లో బేబీ ఫీడింగ్, చైల్డ్ కేర్ రూమ్‌ల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను సాక్షం అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలన్నారు. జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలి. పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలి. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తాం. మున్సిపల్ శాఖలో ఫిర్యాదులు రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తాం. శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు. గంజాయి సరఫరా చేసే, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపండి. శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీలతో కలెక్టర్లు కలిసి పనిచేయాలి.

## జనసేనలో అసంతృప్తి

చేయడం లేదని కూడా ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. అధికారుల బదిలీల విషయంలో అసలు తమ మాటకే విలువ లేకుండా పోయిందని.. కాంట్రాక్టుల నుంచి నిధుల వ్యవహారం వరకు తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేలు చెప్పుకొచ్చారు. తాజాగా సోమవారం రాత్రి విజయవాడలోని ఓ హోటల్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన 18 మంది ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. కలెక్టర్ల సదస్సు ఉన్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సమస్యలు చెప్పాలని ఆయన కోరారు. అయితే.. అసలు తమను పట్టించుకునే పరిస్థితి లేనప్పుడు.. ఇక, తాము ఏం చెబుతామని.. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఓ మత్స్య కార సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఇదే మాటను ఉత్తరాంధ్రకు చెందిన బలమైన నాయకుడు ఒకరు చెప్పారు. మొత్తానికి గ్రౌండ్ స్థాయిలో జనసేన ఎమ్మెల్యేల పరిస్థితి అయితే ఇబ్బందిగానే ఉందని తేల్చి చెప్పారు. దీనిని అధిష్టానానికి చేరవేస్తానని.. నాదెండ్ల మనోహర్ వారికి భరోసా ఇచ్చారు. అయితే.. వాస్తవానికి ఎమ్మెల్యేల మాట ఎలా ఉన్నా.. క్షేత్రస్థాయిలో కొన్ని చోట్ల మిలాఖత్ అయిన నాయకులు కూడా ఉన్నారు. మరికొన్ని చోట్ల వివాదాలకు తెరదీసిన నాయకులు కూడా ఉన్నారు. ఈ సమస్య పరిష్కారం అంత తేలికేమీ కాదని పరిశీలకులు చెబుతున్నారు.

## పిఠాపురం అడ్డా ఎవరిది?

ఉన్న టీడీపీకి వర్మకు కూడా ఒక్కసారిగా ప్రాధాన్యత తగ్గిపోయింది. ఆఖరుకు వర్మ ఖర్మ అన్నట్లుగా ప్రాసలు సైతం జోడిస్తూ సెటైర్లు వేసే సీన్ కి వచ్చారు. దాంతో వర్మ నుంచి గట్టిగానే రియాక్షన్ వస్తోంది. ఆయన తాను చంద్రబాబుని లోకేష్ బాబుని నమ్ముకున్నానని అంటున్నారు. ఈ ఇద్దరూ ఎక్కడా తనకు అన్యాయం చేయరని నమ్మకం ఉందని కూడా చెబుతున్నారు. అంతే కాదు పిఠాపురం అడ్డా అన్న మాటలకు ఆయన కౌంటర్లు ఇస్తున్నారు. తాను పిఠాపురంలో పుట్టానని ఇక్కడే పెరిగాను అని ఇక్కడే తన జీవితం మొత్తం ఉందని ఆయన జనాలకు వివరిస్తున్నట్లుగా ఎవరికి కౌంటర్ తగలాలో వారికే తగిలేలా జవాబు ఇస్తున్నారు ఇక వర్మ అయితే ఎక్కడా తగ్గేది లేదు అనే చెబుతున్నారు. పొత్తులో భాగంగా సీటుని వదులుకున్న వర్మ తనకు ఏ రకమైన పదవి ఈ ఏడాది కాలంలో దక్కకపోవడంతో ఒకింత అసంతృప్తి చెందినా కూడా జనంలోనే ఏదైనా అన్నట్లుగా తేల్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. ఆ విధంగా పిఠాపురంలో తన పలుకుబడిని కాపాడుకోవడమే కాకుండా తానేంటో మరోసారి కళ్ళకు కట్టినట్లుగా రుజువు చేయబోతున్నారు. కార్యకర్తే అధినేత పేరుతో జనంలోకి వస్తున్నాను అని ఆయన తాజాగా చేసిన ట్వీట్ సంచలనం రేపుతోంది. తాను ఈ నినాదంతో ప్రజల్లోకి తిరుగుతాను అని వర్మ స్పష్టం చేశారు. ఇక వర్మ ఇపుడు జనంలోకి వచ్చేశారు. ఆయన ప్రజలలో కలియతిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఆయన మాజీ ఎమ్మెల్యే కాబట్టి ఆయనకు అన్ని విషయాల మీద పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. దాంతో జనంలోకి సులువుగానే వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఉప్పాడ గ్రామంలో పర్యటించారు. అక్కడ మత్స్యకార గ్రామాలలో ఆయన తిరిగారు. వారికి ఇళ్ళ స్థలాలు ఇప్పిస్తామని హామీ సైతం ఇచ్చారు. మరో వైపు చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఆయన అధికారికంగా హామీలు ఇవ్వాల్సి ఉంది. కామీ మాజీ ఎమ్మెల్యేగా వర్మ హామీలు ఇస్తున్నారు. ఒక విధంగా చూస్తే తాను ఒక అధికారిక కేంద్రంగా మారుతున్నారని అంటున్నారు. దీని వల్ల టీడీపీ క్యాడర్ కి జోష్ తేవడమే కాకుండా జనంలో తాను తన పలుకుబడి ఎక్కడా తగ్గిపోలేదని చెప్పుకునే వ్యూహం ఇదని అంటున్నారు. మరి జనసేన వర్మ దూకుడుని చూస్తూ ఊరుకుంటుందా అన్నది ఒక ప్రశ్న అయితే వర్మ ఈ విధంగా ఒక ప్రోగ్రాం ని తన సొంత నియోజకవర్గంలో లాంచ్ చేసి పర్యటిస్తూంటే టీడీపీ పెద్దలు ఎలా రియాక్టు అవుతారు అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. ఏది ఏమైనా తాను మడి కట్టుకుని కూర్చునేది లేదని వర్మ స్పష్టం చేస్తున్నారు. పిఠాపురం వర్మ తాజా నిర్ణయంతో పొలిటికల్ గా చూస్తే జనసేనకు టీడీపీకి మధ్య పీట ముడి గట్టిగానే పడినట్లుంది అని అంటున్నారు.

## వైసీపీలో విభీషణులు

కాదు నిజమే! అంతేకాదు.. వైసీపీ అధినేత జగన్, ఆయన సోదరికి మధ్య ఏర్పడిన ఆస్తుల వివాదంపైనా వీరు సమయస్ఫూర్తిని ప్రదర్శించి తమ అధినేత ఇష్టానికి వ్యతిరేకమే అయినా.. ఆడపడుచు కన్నీరు ఇంటికి మంచిది కాద-ని వ్యాఖ్యానిం చారు. చంద్రబాబు సతీమణిని అసెంబ్లీలో వివాదస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు.. కూడా వీరు.. తప్పని ముక్తకంఠంతో చెప్పారు.(అయితే.. ఇది అంతర్గత సమావేశంలోనే). కూటమి సర్కారుపై విమర్శలు చేయాలని.. చంద్రబాబును తిట్టాలని అన్నప్పుడు కూడా.. వైసీపీలో ఉన్న కొద్ది మంది విభీషణుల వంటి నాయకులు.. ఆ పని చేయలేదు. సమయం-సందర్భం చూసుకుని ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. ఇక, ఒకానొక దశలో సోషల్ మీడియాలో టీడీపీపై విమర్శలు వెల్లువెత్తేలా చేసిన సమయంలోనూ ఈ నాయకులు పెదవి విప్పలేదు.. పరుషంగా ఒక్క మాట కూడా సోషల్ మీడియాలో పెట్టలేదు. పైగా అంతర్గత సమావేశాల్లో వైసీపీ సోషల్ మీడియా విభాగం చేస్తున్న అల్లరి సరికాదని సూచించిన వారే ఉన్నారు. ఇలాంటి వైసీపీ విభీషణులు చాలా మంది ఉన్నా.. ఎన్నడూ పార్టీ మారాలని కానీ.. పార్టీ అధినేతను వదిలేయాలని కానీ ప్రయత్నించకపోవడం గమనార్హం. అలాంటి వారే.. అనంతపురం జిల్లా కు చెందిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కడప జిల్లాకు చెందిన రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, గుంటూరు జిల్లా బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన శశిధర్, గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి మేరుగ నాగార్జున, విశాఖ జిల్లాకు చెందిన గాజువాక మాజీ ఎమ్మెల్యే .. తిప్పల నాగిరెడ్డి.. ఇలా చాలా మంది ఉన్నారు. వీరిపై ఎలాంటి మచ్చలు, మరకలు లేకపోవడం గమనార్హం.

## ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యా యత్నంపై

ఇంటర్న్ షిప్ చేస్తోంది ఇదే హాస్పిటల్లో పిఆర్‌ఓగా ఉన్న డాక్టర్ దీపక్ ఈ అమ్మాయిని గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నట్టు, హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడంతోరెండుసార్లు ఆమెను డా దీపక్ కొట్టినట్లు, దాంతో తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం రాత్రి నియో వెక్ 10 అనే ఇంజక్షన్ను ఎక్కించుకొని ఆసుపత్రిలోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు సదరు విద్యార్థిని సూసైడ్ లెటర్ రాసింది. ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లే జంక్షన్ దగ్గర ధర్నా నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో మానవహారం నిర్వహించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ భరత్ ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తూ విషయం ఆయన దృష్టికి తెచ్చారు. సూసైడ్ లెటర్ గా చెప్పబడే డైరీలో కాగితాల జిరాక్స్ కాపీలను చూపించారు. ఈసందర్భంగా భరత్ మీడియాతో మాట్లాడుతూ 72గంటల తర్వాత ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం, బాధాకరం అని అన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరిగే అకృత్యాలకు అంతులేకుండా పోతోందని భరత్ అన్నారు. మూడు రోజులక్రితం యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే,ఈ ఘటన వెలుగులోకి రాలేదంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు రెండు గంటలకు పైగా ధర్నా చేస్తున్నపుడు కూడా ప్రభుత్వ స్పందన ఏమాత్రం కనిపించకపోవడం వింతగా ఉందని ఆయన వాపోయారు. జగనన్న ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్ ఉన్నపుడు మహిళలకు ఎంతో రక్షణ ఉండేదని, తప్పు చేయడానికి భయపడేవారని భరత్ అన్నారు. మరోపక్క నిందితుడిపై హాస్పిటల్ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని మాజీ ఎంపీ భరత్ పేర్కొన్నారు. లైంగికంగా వేధించిన విషయాన్ని కూడా ఇందులో బాధితురాలు ప్రస్తావించడాన్ని భరత్ గుర్తుచేస్తూ, వేధింపులకు పాల్పడిన డాక్టర్ ని అరెస్టు చేసి, సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత యువతికి పూర్తిగా అండగా ఉంటామని, ఆమె తల్లిదండ్రులకు ,విద్యార్థులకు చెబుతున్నామన్నారు. ఎలాంటి రాజకీయ వత్తిడికి అవకాశం లేకుండా యువతికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులిటెన్ కూడా ఇప్పించే కార్యక్రమాన్ని కూడా చేస్తామని అన్నారు.

## ఇళ్లు మంజూరు

ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ను ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ గృహనిర్మాణ పథకానికి ఇప్పటికే వేల కోట్లు కేటాయించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 6.40 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని, మార్చి 2026 నాటికి ఈ గృహ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దర్యాప్తు జరిపించాలి

రామ్ కోరారు. పాస్టర్ మరణం ప్రమాదమని కొందరు, అనుమాస్పదంగా ఉందని మరికొందరు పేర్కొంటున్న నేపథ్యంలో వాస్తవాలేమిటో పోలీసులు సమగ్ర దర్యాప్తులో తేల్చాలని ఆయన కోరారు.ప్రవీణ్ పగడాల భౌతిక కాయానికి పోస్ట్ మార్టం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరకు తీసుకు రావడంతో పెద్దఎత్తున జనం అక్కడికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం భరత్ అక్కడకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తనకు ప్రాణహాని ఉందని వారం రోజుల క్రితం సోషల్ మీడియాలో పాస్టర్ ప్రవీణ్ ఒక పోస్టు పెట్టారని ఇక్కడవాళ్ళు చెబుతున్నారని ఆయన అన్నారు. ఒక మంచి పాస్టర్ అని అందరూ చెబుతున్నారని అందుకే ఇంతమంది క్రైస్తవ లోకం ఇక్కడకు వచ్చి జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారని భరత్ పేర్కొన్నారు. అయితే ఏదీ పూర్తిగా తెలీయకుండా ఒక నిర్ధారణకు రాలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు చేసి ప్రమాదమా, అనుమానాస్పద మరణమా అనేది తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి వాస్తవాలు,పూర్వాపరాలను వెలుగులోకి తేవాలని ఆయన డిమాండ్ చేసారు.

## కూటమికి వైసీపీ మరో షాక్..?

స్థానిక సంస్థల్లో ఫిరాయింపుల్ని తీవ్ర స్థాయిలో ప్రోత్సహించడం ద్వారా వైసీపీ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ప్రయత్నిస్తోంది. అయితే గతంలో వైసీపీ ప్రభుత్వం తెచ్చిన చట్టం కారణంగా నాలుగేళ్ల వరకూ అవిశ్వాస తీర్మానాలు పెట్టే అవకాశం లేకపోవడంతో సైలెంట్ గా ఉన్న కూటమి.. ఇప్పుడు ఆ గడువు పూర్తి కావస్తుండటంతో వరుసగా నోటీసులు ఇస్తోంది. ఈ నేపథ్యంలో కడప జడ్పీ పీఠాన్ని కాపాడుకునేందుకు వైసీపీ తాజాగా అక్కడి జడ్పీటీసీల్ని బెంగళూరు, హైదరాబాద్ కు తరలించినట్లు వార్తలొచ్చాయి. ఇదే క్రమంలో ఇప్పుడు గ్రేటర్ విశాఖపట్నం మేయర్ సీటును కాపాడుకునేందుకు అక్కడి కార్పోరేటర్లను ప్రలోభాలకు దూరంగా బెంగళూరుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ కార్పోరేషన్లో పూర్తి మెజార్టీతో ఉన్న వైసీపీపై ఆధిపత్యం కోసం కార్పోరేటర్లను తమవైపు తిప్పుకుంటున్న కూటమి పార్టీలకు దీంతో షాక్ తగిలినట్లయింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం మార్చి/26/2025

3

www.viswamvoice.com


## స్టేట్ యోగ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు స్వామి వివేకానంద యోగా ఆశ్రమం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వామి వివేకానంద యోగఆశ్రమంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు స్టేట్ యోగా పోటీలకు ఎంపికైనట్లు యోగా గురువు డాక్టర్ యోగా శ్రీనివాస్ అన్నారు మార్చ్ 9 తారీకు నా కొత్తపేటలో జరిగిన జిల్లా యోగా పోటీల్లో తూర్పుగోదావరి కోనసీమ కాకినాడ జిల్లాల నుంచి సుమారు వందమంది విద్యార్థులు ఈ యోగా పోటీల్లో పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థుల్లో మన కోనసీమ జిల్లా నుంచి రావులపాలెం యోగా ఆశ్రమంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఆర్ లావణ్య, టీ పూజిత , ఎం అనుదీప్తి, ఎన్ గ్రీష్మ భార్గవి, ఏ శశి శ్రీ కే.సత్య గంగాభవాని వైజాగ్‌లో 28వ తారీకు నా జరిగే స్టేట్ యోగా పోటీలకు ఎంపికైనట్టు రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఇంటర్నేషనల్ జడ్జి మోటూరు బైరవ స్వామి యోగా గురువు డాక్టర్ యోగా శ్రీనివాస్ అన్నారు.

## ప్రతి ఆయకట్టుకూ సాగు నీరందించాలి

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకీ సాగునీరు అందించేలా అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు చర్యలు చేపట్టాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అధికారులను ఆదేశించారు. రామచంద్రపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఇరిగేషన్, అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, రైతులతో మంత్రి మాట్లాడారు. గతంలో డ్రైనేజీలు, కాలువలను పట్టించుకోక పోవడంతో గుర్రపు డెక్క పూడికతో నిండి అధ్వానంగా తయారయ్యాయన్నారు. వైసిపి ప్రభుత్వం కాలువలను రైతులను పట్టించుకోలేదన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలన
# గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**అమలాపురంజిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** అందరి సమన్వయ భాగ స్వామ్యంతో క్షయ నివారణ చర్యలు బలోపేతం చేస్తూ క్షయకు చరమగీతం పాడి క్షయ కానరాని ప్రపంచాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపు నిచ్చారు సోమవారం కలెక్టరేట్ నందు ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ముందుగా గోడపత్రికను ఆయన ఆవిష్కరించే మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోక డంతో కలిగే ప్రమాదకర అంటువ్యాధన్నారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న వ్యా ధుల్లో అత్యంత ప్రమాదకరమైనదిగా గుర్తింపు పొందిన క్షయవ్యాధిని నయ చేయడానికి, నివారించడానికి వీలు ఉన్నప్పటికీ అవగాహన లోపంతో ప్రపంచ వ్యా ప్తంగా అనేక నిండు ప్రాణాలు గాల్లో కలుస్తు న్నాయన్నారు. ఇలాం టి తీవ్ర పరిణామాలకు కారణ మవుతున్న క్షయ పట్ల పూర్తి అవగాహన కల్పించ టానికి ప్రతి ఏట 24 మార్చిన ప్రపంచ క్షయ దినం నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ టిబీ దినో త్సవాన్ని "అవును ! టి బీని అంతం చేయవచ్చుననే" ఇతి వృత్తంతో అంకితభావం, పెట్టుబడులు, కార్యాచ రణ అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేశారన్నారు.క్షయ రోగంతో ప్రాణ నష్టం, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక ప్రతి కూల పరిణామాలు జని స్తున్నాయన్నారు అత్యధిక ప్రాణాలు తీస్తున్న టి బీ వ్యాధికి చికిత్స, నివారణ మార్గాలు ఉన్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. క్షయ వ్యాధి గ్రస్తుల్లో దగ్గు, ఛాతి నొప్పి, బరువు తగ్గడం, అలసట, జ్వరం, రాత్రి చెమట పట్టడం, అతి వణుకు లాంటి లక్షణాలు కనిపిస్తాయనీ. క్షయ నివారణ మార్గాల్లో వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గి నపుడు నోటిని కండువా కప్పుకోవడం, చేతులను తరుచుగా శుభ్రం చేసు కోవడం, ఆరోగ్యకర జీవనశైలి పాటించడం, సరైన వైద్య చికిత్స పొందడం, పోష కాహారం తీసుకోవడం, సరిగ్గా నిద్ర పోవడం లాంటి జాగ్రత్తలు తీసు కోవాలనీ ఇలాంటి ప్రమాదకర వ్యాధికి సరైన చికిత్స ఉందని, నివారణ మార్గాలు పాటించాలన్నా రు.అనాదిగా మానవాళి ని పట్టి పీడుస్తున్న టిబీ వ్యాధిని అశ్రద్ధ చేస్తే ప్రాణాలు పోతా యని గమనిస్తూ, రోగులకు సరైన చికిత్సతో పాటు ఇతరులకు



సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకో వడం వంటి, అవగాహనతోక్షయకు చరమగీతం పాడడం సత్వరమే జర గాలన్నారు. ఈ చర్యల ను తీసుకు న్నపుడు తప్పకుండా క్షయ నివారణ సుసాధ్యం అవు తుందన్నారు.జిల్లాలో ఏడు ట్రీట్మెంట్ యూనిట్లు, అదే విధంగా 23 నాట్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ ఏడాదిలో 11,677 అను మానిత కేసులను పరీక్షించి 223 మందికి క్షయవ్యాధి ఉన్నట్లు గుర్తించామన్నారు మొండి వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు రూ 1000 లు భృతిని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి టీవీ ముక్త అభియాన్, టీవీ ముక్త పంచాయత్ క్రింద వ్యా దిగ్రస్తులకు సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాతి మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రమాద ప్రాణాంతకం అయినప్పటికీ జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్య మేనని తెలిపారు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ప్రాణం మీదకు తెచ్చుకోకుండా నివారణ చర్యలు బలోపేతం చేయాలన్నారు. క్షయ వ్యాధి నివారణ కొరకు పూర్తి స్థాయిలో మందులు అందుబాటులోఉన్నా నిర్లక్ష్యం ప్రాణాలను కబళి స్తోంద న్నారు క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండటం ద్వారా మృత్యువు నుంచి బయటపడవచ్చున న్నారు.క్షయ రోగం ప్రదానంగా ఉపిరితిత్తులను దెబ్బ తీస్తుందన్నారు మెదడు, వెన్నుపూస, జీర్ణాశయం, కిడ్నీలకు సోకకుండా అప్రమత్తంగా ఉండాల న్నారు. ఊపిరితిత్తులకు టీబీ గాలి ద్వారా సోకు తుంద న్నారు హైరిస్క్ టీబీ బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో ఉంటుందని. హెచ్ఐవి, దయాబెటిక్, డయాలసిస్ రోగులు, అవయవ మార్పిడి చేసుకున్న, కేన్సర్ రోగులు, హెల్త్ కేర్ వర్కర్స్, టీబీ. ఉన్న వ్యక్తులకు అతి దగ్గరగా ఉండే వాళ్లలో హైరిస్క్ టీబీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.క్షయ నివారణ దినోత్సవాన్ని జరుపు కోవడం ద్వారా వ్యాధి గురించి అవగాహన పెంచడం, నియంత్రణ, చికిత్స విధానం ప్రజలకు తెలియ చేసే ముఖ్య ఉద్దేశంతో ప్రతి ఏటా టీబీ దినోత్సవాన్ని జరుపు కోవటం జరుగుతోందన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి నందు నిర్వ హించిన సభలో జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి సిహెచ్ వి భరత లక్ష్మి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా విపరీత దగ్గు, రాత్రి వేళల్లో జ్వరం, చెమట పోయడం, బరువుతో పాటు ఆకలి. తగ్గడం, అరుదుగా రక్త వాంతులు, మందులకు స్పందిం చకపోవడం వంటివి కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసు కోవాల న్నారు. వైద్యులు ఛాతీ ఎక్రే, కళ్లి పరీక్షలు చేస్తారన్నారు. క్షయ వ్యాధి నివారణ, చికిత్సకు పరిశోధనలు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతు న్నాయని కొత్త మందులు, టీకాలు, చికిత్స పద్ధతుల అభివృద్ధికి ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు.. టీబీ సోకిన వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని గాలి వెలుతురు ఉన్న గదిలో ఉండాలని. దగ్గినప్పుడు రుమాలు కాని, టిష్యు పేపర్ కాని, చెయ్యి కాని అడ్డు పెట్టి దగ్గాలన్నారు జీవన శైలీ ఆరోగ్యకరంగా ఉండాలని షోషకాహారం తీసుకోవడంతో పాటు శారీరక వ్యాయామం ఉండాలన్నారు ఇంట్లో పిల్లలు, వృద్ధులు, గర్భవ తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు.చికిత్స విధానం దీర్ఘకాలికంగా ఉంటుందని,మందులు పూర్తిగా వాడకపోయినా డ్రగ్ రెసిస్టెంట్ టీబీగా దారి తీసే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వమే డాట్ ద్వారా పూర్తి వైద్య సాయం చేస్తుం దన్నారుక్షయ వ్యాధి నివారణ కొరకు ప్రభుత్వ వైద్య శాలలే ఉత్తమమన్నారు.అన్ని ప్రభుత్వ వైద్య శాలల్లో క్షయ వ్యాధికి డాట్ సెంటర్స్ ద్వారా ఉచిత వైద్య సేవలు అంది స్తున్నారన్నారు ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శంకర్రావు శంకర్రావు డాక్టర్ సుమలత, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ జాన్ లెవీ, టీవీ కోఆర్డినేటర్ ఫిజికల్ పాల్గొన్నారు

# జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి అధ్యక్షతన కలెక్టరేట్లో విజయోత్సవ సభ

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలోనూ జరగని విధంగా విజయ వంతం చేసిన సిబ్బంది ఉత్తమ సేవలను గుర్తించి ప్రశంస పత్రాలు మెమెం టోలతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాతి అభి నందించారు. మంగ ళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ లో సిబ్బంది చూపిన ప్రత్యేక చొరవను అభినందిస్తూ విజయోత్సవ సభను జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల కృషిని విజయాలను ప్రతిభను నైపుణ్యాలను గుర్తించి సభను నిర్వహించడం జరిగింద న్నారు విధి నిర్వహణలో మంచిగా పనిచేయడానికి ప్రేరణగా ఉద్యోగుల ఉత్పాదక శక్తిని పెంచే దిశగా విజయోత్సవ సభను నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న రబి సీజన్లో కూడా ఆధు నిక విధానాల ద్వారా జిల్లా ను ముందంజలో నిలపడానికి ఇదే పందా ను కొనసాగించాలన్నారు కోనసీమ జిల్లాలో ఖరీఫ్ 2024-25 ధాన్యం కొను గోలు కేంద్రా లు 371 ఆర్ఎస్కెఎస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా వ్యవ సాయ శాఖ, పౌర సరఫరాల శాఖ సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. మొత్తం 2,27,415 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని జిల్లాలో 39,180 మంది రైతుల నుండి, అదేవిధంగా 6,090 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కృష్ణా జిల్లా రైతుల




నుండి కొనుగోలు చేసి, రూ 523 కోట్లను 48 గంటల లోపే రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో విజయవంతంగా సరైన సమయంలో పూర్త యిన ప్రాముఖ్యత గల ప్రక్రియగా ఆమె అభివర్ణిం చారు ఇ-క్రాప్ నమోదు నుంచి మొదలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వరకు లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది కీలక పాత్ర పోషించినం దుకు అభినందనలు తెలిపారు. ధాన్యం రక్షణ కొరకు రైతులకు సరఫరా చేసిన తార్పాలిన్లు అంశాన్ని రాష్ట్రస్థాయి పౌరసర ఫరాల అధికారులు ప్రశంసించి ఈ తరహా విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలుకు సంకల్పించా రన్నారు. ధాన్యం కమిషన్ నిధులతోనే ఆర్ఎస్కెలలో స్టేషనరీ, తార్పాలిన్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గోను సంచులు, హమా లీలు, రవాణా వంటి సదు పాయాలను ప్రాథమిక సంఘాల ద్వారా అందించి, రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించి రైస్ మిల్లులకు తరలించడం మరియు రైతులకు సమయానికి నగదు చెల్లింపు చేయడంలో కీలక పాత్ర పోషించి విజయవంతం గా పూర్తి చేసినందుకు డిసిఒకు అభినందనలు తెలిపారు. జిల్లా సరఫరా అధికారి వారి సిబ్బంది ఇతర అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి రైస్ మిల్లుల నుండి బ్యాం క్ గ్యారెంటీ సేకరణ, గోను సంచుల సేకరణ, ఆర్ ఎస్ కె లను రైస్ మిల్లుల కు అనుసంధానం చేయ డం వంటి కార్యక్ర మాల ను సమర్థవంతంగా నిర్వహించారన్నారు..అలాగే, రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారుల ను ఏర్పాటు చేసి, ధాన్యం దిగుమతిలో ఏ విధమైన ఆలస్యం లేకుండా చూసి, మిల్లుల్లో తనిఖీ కార్యక్రమాలు చేపట్టి, రైస్ మిల్లర్లు సమయానికి స్పందించి, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు, సేకరణ ప్రక్రియ విజయ వంతంగా నిర్వహించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ వారి సిబ్బంది సహాయ మేనేజర్లు, కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, కలసి, రైతు పొలం వద్ద నుండే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, 371 ఆర్ఎస్కెలలో నియమించబడిన సిబ్బందికి శిక్షణ తరగతుల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాటించవ లసిన నియమాలు, విధానాలపై అవగాహన కల్పించి.ఆర్.ఎస్.కె సిబ్బందికి అవసరమైన సదుపాయాలన్నింటినీ, తేమ శాతం , అనాలిసిస్ కిట్లు అంద జేయడంతో పాటు, రైతులకు ధాన్యం కొనుగోలు విధానం అర్థ మయ్యేలా కరపత్రాలు బ్యానర్లు ఆర్ ఎస్ స్కే ల వద్ద ఏర్పాటు చేశారని. రైతులకు అవసరమైన గోను సంచులు, రవాణా కోసం వాహనాలను సిద్ధం చేయడంతో పాటు, ధా న్యంలో తేమ తరుగులో ఏ విధమైన లోపాలు లేకుండా, జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థ వంతంగా పర్యవేక్షించిందన్నారు.నిర్దేశించిన 48 గంటల లోపే రైతుల ధాన్యానికి సంబంధించిన నగదు నేరుగా వారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు చేపట్టారన్నారు. రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని నిర్ణీత సమయానికి 100% సీఎంఆర్ రూపంలో పూర్తిచేసి, బియ్యం రూపంలో బఫర్ గోదాములకు తరలించి, రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించిన జిల్లా మేనేజర్ మరియు సిబ్బందికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, జిల్లా వ్యవసాయ అధి కారి వి. బోసుబాబు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, డి సి ఓ ఎస్ మురళీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## యానాంలో పెండింగులో ఉన్న వివాహ నిర్వహణ నిధులు జమ

**- గృహ నిర్మాణం పథకానికి 7 లక్షల పెంపు - యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్**

**యానాం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలోదారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న వధువుల వివాహ నిర్వహణ ఆర్థిక సహాయం కోసం సుమారు 495 మందిమరియు వితంతువు కుమార్తెకు వివాహ ఖర్చులకి సంబంధించి 127 మంది లబ్ధిదారులకి ఆర్థిక సహాయం గత కొన్ని సంవత్సరాల నుండి (2018 నుండి) ఎవరికి ఎలాంటి లబ్ధి చేకూరలేదు. ఎమ్మెల్యే గొల్లపల్లి కృషితో వాటికి సంబదించిన ఆర్థిక సహాయం వారి వారి ఖాతాల్లో 23/03/2025 నుండి జమ చేయడం జరిగింది. ప్రతి యొక్క పేద కుటుంబానికి అప్పటి 2018 నుండి పెండింగ్లో ఉన్న లబ్ధిదారులకి కూడా మంజూరు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించమని కోరడం మరియు ఈ అసెంబ్లి సమావేశాల్లో కూడా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు కూడా మద్దతుతో మంగళవారం నుండి లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు లబ్దిదారులు తమ తమ ఖాతాకు చెక్ చేసుకోవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న సమస్యని పరిష్కరించినందుకు గాను పలువురు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. యానం ప్రాంతంలో



గృహాలు నిర్మించే వారికిఅసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎస్సీ/ఎస్టీ ఆది ద్రావిడ సంక్షేమ పథకం ద్వారా గృహ నిర్మాణం నిర్మించే వారికి ఈ పథకం కింద రూ.7 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్య మంత్రి రంగస్వామి శాసనసభలో ప్రకటించినట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.ఇక మీద నూతనంగా గృహ నిర్మాణం చేసుకునే ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు 7 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపినట్లు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పత్రిక ప్రకట ద్వారా తెలిపారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ రోడ్లకు రూ.15 కోట్లు విడుదల

**- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెల్లడి**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని వివిధ గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ. 15.83 కోట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని అనేక రోడ్ల సమస్యల పరిష్కారానికి ఓ మార్గం ఏర్పడింది. ఈ మేరకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిసి రోడ్ల నిర్మాణానికి ఏలేశ్వరం మండలానికి రూ. 62 లక్షలు, ప్రత్తిపాడు మండలానికి రూ. 1 కోటి 33 లక్షలు, శంఖవరం మండలానికి రూ.80 లక్షలు, రౌతులపూడి మండలానికి రూ. 85 లక్షలు చొప్పున నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కొంతంగి కొత్తూరు నుండి అచ్చంపేట మీదుగా గొంధి కొత్తపల్లి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి రూ. రెండు కోట్ల 20 లక్షలు, కత్తిపూడి జాతీయ రహదారి నుండి వజ్రకూటం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 98 లక్షలు, ఎలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామం నుండి తిరుమాలి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి రూ. 70 లక్షలు, జాతీయ రహదారి చిన్నింపేట నుండి పెద్దనాపల్లి గ్రామానికి బీటీ రోడ్ నిర్మాణానికి రూ.1 కోటి 35 లక్షలు, రౌతులపూడి మండలంలో లచ్చిరెడ్డిపాలెం



గ్రామం నుండి ఎన్.ఎన్. పట్నానికి తారు రోడ్డు నిర్మాణానికి రూ. రెండు కోట్ల 60 లక్షలు, రౌతులపూడి-గిడజాం రోడ్డు నుండి బాబభూపాల పట్నం మీదుగా లచ్చిరెడ్డిపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ. 1 కోటి 80 లక్షలు, రాజవరం నుండి దిగువశివాడకు తారు రోడ్డు నిర్మాణానికి రూ. 1 కోటి, రాజవరం-దిగువ శివాడ రోడ్డు నుండి గంగవరంనకు తారు రోడ్డు నిర్మాణానికి రూ. 60 లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని మీడియా ద్వారా నియోజవర్గ ప్రజలకు తెలపడానికి సంతోషిస్తున్నానని చెప్పారు. నియోజకవర్గంలో వివిధ ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించడమే కాకుండా అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను తాను కోరిన వెంటనే విడుదల చేస్తూ, నియోజవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు నియోజవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆ ప్రకటలో వెల్లడించారు. ఇప్పటికే నియోజవర్గంలో తారు, కాంక్రీటు రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయలను మంజూరు చేసి మంత్రుల ద్వయం సహకరించిన విషయాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు.



## సిమెంట్ రోడ్డును పరిశీలించిన ప్రజా ప్రతినిధులు

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలంలోని చిరుతపూడి గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద మంజూరైన చిరుతపూడి మెయిన్ రోడ్డు సిమెంట్ రోడ్డు పనిని మండల అధ్యక్షులు శ్రీ దొమ్మేటి వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సరోవర్, చిరుతపూడి సర్పంచ్ కోట బేబీ రాణి, చిరుతపూడి ఎంపీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.



## నేడు మండపేట పురకార్యలయంలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్

### వేగుళ్ళ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార వేదిక

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణ,రూరల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఈ నెల 26 బుదవారం ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. మండపేట మున్సిపల్ కార్యాలయంలో వున్న ఎమ్మెల్యే చాంబర్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. మండపేట పట్టణం మండపేట మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
బుధవారం 26/ మార్చి/2025
www.viswamvoice.com





## రికార్డుల నిర్వహణలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి: జెసి నిషాంతి



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** భూ పరిపాలన వ్యవ హారాలు చూసే అతి ముఖ్యమైన వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థని ఈ వ్యవస్థ లో జవాబు దారితనం అంకితభావం నిబద్ధతతో పనిచేస్తూ రెవెన్యూ రికార్డులు నిర్వ హణలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి రెవెన్యూ సిబ్బం దికి సూచించారు మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ ఉద్యో గులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి భూ పరిపాలన అంశాల ఫైలింగ్ నిర్వహణ విధి విధానాల పట్ల పరిపూర్ణమైన అవగాహనను పెంపొం దించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిపోర్టులు స్పష్టతతో తయారు చేసేందుకు అందుబా టులో ఉన్న సాంకేతికత ను జోడిస్తూ పారదర్శ కంగా రూపొందించాలని ఆదేశించారు ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం భూమి సేకరణకు ఈ రికార్డులే ఆధారమన్నారు. భూ రికార్డులు, పన్ను రికార్డులు, ఆస్తి రికార్డులు మరియు ఇతర సంబంధిత పత్రాలను నిర్వహించే ప్రక్రియ రెవెన్యూ శాఖ యొక్క ముఖ్యమైన బాధ్యతని ఇది పౌరులకు ప్రభుత్వానికి ముఖ్యమై న సమాచారాన్ని అంది స్తుందన్నారు గ్రామస్థాయి వీఆర్వో నుండి కలెక్టరేట్ వరకు రెవెన్యూ సంబం ధిత నివేదికలు సకా లం లో ప్రాపర్గా స్పష్టతతో రికార్డులు రూపొందించి సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయి నుండి భూ సమస్యల పై సంబంధిత తాసిల్దార్ ఆర్డీవోలు విచారించి స్పెసిఫిక్ రిమార్కులతో కలెక్టరేట్ సమర్పిం చాలని ఆదేశించారు తద్వారా రెవెన్యూ సిబ్బంది సామర్థ్యాలను నాలెడ్జ్‌ను పెంపొందించుకుంటూ డ్రాఫ్టింగ్లో అక్షర దోషాలకు తావు లేకుండా సాంకేతి కతను జోడిస్తూ కచ్చితత్వంతో కూడిన నివేదికలను సమర్పించాలన్నారు. కోర్టు కేసులు పరిష్కారం విషయంలో కంటెంట్ కు జాప్యాలకు తావు లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ భూ పరిపాలన అంశాల నిర్వహణ తీరు పట్ల భూ యజమానులకు విశ్వసనీయతను పనులు సకాలంలో జరు గుతాయననే నమ్మకాన్ని పెంపొందించే దిశగా పనిచేయాలన్నారు రికార్డులను భౌతికంగా, డిజిటల్ గా భద్రపరచాల న్నారు రికార్డులను క్రమబద్ధంగా సులభంగా అందుబాటులో ఉండేలా నిర్వహించాల న్నారు. రికార్డులను ఎప్పటికప్పు డు నవీకరించాలని త ద్వారా సమాచారం ఖచ్చితంగా ఉంటుంద న్నారు. పౌరులు ఇతర సంబంధిత వ్యక్తులు రికార్డులను



సులభంగా యాక్సెస్ చేయగలగా లన్నారు. రికార్డులను డిజిటలైజ్ చేయడం వల్ల వాటిని నిర్వహించడం యాక్సెస్ చేయడం సుల భం అవుతుందన్నారు. భూమి యాజమాన్య హక్కుల విషయంలో వివాదం తలెత్తినప్పుడు రికార్డ్ ఆఫ్ రైట్ ను ప్రామాణికముగా పరిగ ణిస్తారన్నారు. డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి మాట్లాడుతూ పూర్తి సమన్వయంతో భూ పరిపాలన ,ఎన్నికల నిర్వహణ, కోర్టు కేసుల పరిష్కారం అంశాలలో నైపుణ్యాలను పెంపొం దించుకుని మెరుగైన సేవలను అందించాల న్నారు. కలెక్టరేట్ పరి పాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు ప్రతి సీటుకు సంబంధించి ఉద్యోగుల జాబ్ చార్ట్ ప్రకారం నిర్వహించాల్సిన విధివిధానాల పట్ల పరి పూర్ణమైన అవగాహ నను కల్పించారు. ఈ కార్య క్రమంలో సెక్షన్ సూపరిం టెండెంట్లు శివరాజ్, రమణకుమారి ఉపతాహసిల్దార్లు వంశీ ఏసుబాబు సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా రామాలయ వార్షికోత్సవం

### - హాజరైన ప్రముఖులు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట 14వ వార్డు శ్రీరామ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రథమ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు అర్చనలు అభిషేకా



లు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు.ఆలయాన్ని సుందరంగా అలంకరించారు.కాద చంద్రరావు సత్యవతి దంపతుల కుమార్డు శ్రీనుబాబు, సూర్యకుమారి, మనుమలు ప్రసన్న, చందు కుటుంబ సభ్యులు కలిసి సుమారు రు 2 లక్షలు విలువ చేసే వెండి కిరీటంలు స్వామి వారికి బహూక రించారు. సంఘ నాయకులు పలివెల నాగేశ్వర రావు, నామాల సత్యనారాయణ, చోల్లంగి గోవిందు, చోల్లంగి సూరిబాబు, ధర్మకర్త గుత్తుల లోవరాజులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. మండపే ట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ మర్యా దలతో ఆయనకు స్వాగతం పలికారు. పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి,



కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ (రాజుబాబు), వైస్ చైర్మన్ పిల్లి గణేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ కాళ్ళకురి గొల్లబాబు తనయులు, జేసీ అకాడమీ అధినేత తణుకు జయచంద్ర ప్రసాద్, బీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్ర హ్మం, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగా ధర్, మాజీ కౌన్సిలర్స్ యాంద్ర ప్రభాకరరావు, బెల్లపుకొండ దొరబాబు, శెట్టిబలిజ సంఘం ప్రెసిడెంట్ పంపన శ్రీనివాస్‌లు ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. విగ్నేశ్వర, రామాంజనేయ భజనా బృందం ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించారు. శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లోసంఘ సభ్యులు అనుసూరి వెంకటరమణ,రాయుడు నాగేశ్వరరావు, గుత్తుల సూరిబాబు, చోల్లంగి రాము, వనుం ఆదినారాయణ, బొక్కా రాంబా బు, పలివెల లోవరాజు, జుట్టుక సూరిబాబు ,నామాల అంజిబాబు, బొక్కా శ్రీనివాస్ అను సూరి వెంకన్న, గుత్తుల వీరన్న,కోశెట్టి నాని, వళ్ళు ప్రశాంత్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లవరంలో అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు




**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక హై స్కూల్ లో మండలంలో గల అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజుల పాటు సిడిపిఓ వై విజయశ్రీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా పోషణ భీ పడాయి భీ, ఆదర్శ శీల, నవ చేతన కార్యక్రమాలపై 24 మార్చి నుంచి 26 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదర్శశీల నవ చేతన మరియు మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు విద్య ఏవిధంగా నేర్పించాలి అనే విషయాల గూర్చి నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటలక్ష్మి, ఎస్ కే ఉన్నిషా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### 27న ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షపై సదస్సు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేం ద్రం శంఖవరం ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షపై విద్యార్థులకు ఈ నెల 27 న అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే.కృష్ణ వేణి తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్లో ఉదయం 9 నుండి 11 గంటల వరకు ఈ సదస్సును నిర్వహిస్తా మన్నారు. 6 వ తరగతి ప్రవేశ పరీక్షను ఓఎంఆర్ షీట్లో పరీక్ష రాసే విధానం, మోడల్ పేపర్ల గురించి వివరిస్తా మన్నారు. అవగాహన సదస్సుకు హాజరయ్యే విద్యార్థులు వారి తల్లిదండ్రులతో గానీ, ఉపాధ్యాయులతో గాని హాజరు కావాలని సూచించారు. 6 వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేయని విద్యార్థులకు అదే రోజున ఉచితంగా మోడల్ స్కూల్లో ఆన్లైన్ చేయనున్నట్లు కృష్ణవేణి పేర్కొన్నారు. ఆన్లైన్ చేయించుకునే విద్యార్థులు వారి ఆధార్, తల్లి దండ్రుల ఆధార్ కార్డులు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్ తీసుకుని రావాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని ప్రిన్సిపాల్ కృష్ణవేణి సూచించారు.

## సినిమా థియేటర్‌లో చావా సినిమా చూసిన 350 మంది స్కూల్ పిల్లలు

### - పిల్లలకు దేశభక్తి పెంపొందించే విదంగా ప్రయత్నం
### - గురుదేవ్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నిధులతో చావా సినిమా ప్రదర్శన


**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంస్థానిక గురుదేవ్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో 350 మంది పిల్లలుకు చావా సినిమా చూపించడం జరిగింది.శివాజి మహారాజ్ కుమారుడు సంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధా రంగా తీసిన సినిమా చాలా అద్భుతంగా భారత దేశ ఖ్యాతిని సినిమా డైరెక్ట్ చేసిన వారు అలానే నిర్మాత, నటి నటులు కలిసి మరో సారి ఈ ప్రపంచానికి తెలియజేసారు. ఈ సందర్భంగా గురుదేవ్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం అయిన గిరీష్ ప్రభు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పిల్లలతో సహా కలిసి చూసే సినిమా చావా సినిమా అని, అందులోనూ భరత మాత వడిలో ఎంతో మంది రాజులు వున్నా ఛత్రపతి శివాజి మహారాజ్ ప్రత్యేకమని, అలాంటి మహారాజ్ కుమారుడు అయిన శంభాజి జీవిత పోరాట చరిత్ర చాలా గొప్పదని అన్నారు.ఇలాంటి చరిత్రలు పిల్లలుకు పాఠాలు రూపంలో మేము,టీచర్స్ చెప్పినా గాని డిజిటల్ స్క్రీన్ మీద చూస్తే ఆది పిల్లలు యొక్క మనసులో బలంగా నాటుకుంటుందని ఉదేశంతో గురుదేవ్ స్కూల్ నుండి 350 మంది పిల్లలుకి స్కూల్ యాజమాన్యం యొక్క సొంత నిధులతో చూపించడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం స్థానిక కిషోర్ థియేటర్ యాజమాన్యం వారిని అడిగిన వెంటనే వారు వెంటనే స్పందించి సహాయ సకారాలు అందించడం జరిగిందని అందుకు థియేటర్ సిబ్బందికి ధన్యవాదములు తెలియజేసారు. అయితే 350 మంది పిల్లలుతో కలిసి చావా సినిమా చూస్తేంటే చాలా సంతోషం కలిగిందని,పిల్లలు అందరూ ఛత్రపతి శివాజి మహారాజ్ కి జై అని నినాదాలు చేస్తుంటే అ ఫీలింగ్ మాటలలో



చెప్పలేము అని అన్నారు. సినిమా విరామం సమయంలో పిల్లలుకు స్నాక్స్,వాటర్ అందించడం జరిగింధన్నారు. అలానే సినిమా థియేటర్ లో ప్రతి ఒక్కరిని ఎంతో శ్రద్దగా, జాగ్రత్తగా మా స్కూల్ టీచర్స్ పర్యవేక్షణలో జరగడం వలన ఎటువంటి ఇబ్బందులు జరగలేదన్నారు. అలానే ఈ సందర్భంగా పిల్లలు యొక్క తల్లితండ్రులు మాట్లాడుతూ నియోజకవర్గం లోనే కాకుండా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొట్టమొదటి సారిగా ఇలాంటి చరిత్ర కలిగిన సినిమా స్కూల్ పిల్లలుకు చూపించిన ఘనత ఒకే ఒక స్కూల్ గురుదేవ్ పబ్లిక్ స్కూల్ అని అన్నారు.ఇలాంటి స్కూల్ నందు మా పిల్లలు చదవటం చాలా సంతోషం మని,ఇవే కాకుండా అనేక ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని, విద్యతో పాటు విద్యార్థులలో ఉండే నైపుణ్యం బయటకు తీసే ప్రయత్నం గురుదేవ్ స్కూల్ యాజమాన్యం చేస్తుందని అందుకు మణిమాల గిరీష్ ప్రభు లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ప్రత్యేకంగా పిల్లలు యొక్క తల్లితండ్రులుకు స్కూల్ యాజమాన్యం ధన్యవాదములు తెలిపారు.


## గండిస్వామి ప్రసాద్‌కు జాతీయ సాహిత్య పురస్కారం

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు సాహిత్యంలో విశేషమైన కృషి అందించిన మండలంలోని ద్వారపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గండి స్వామి ప్రసాద్ జాతీయ స్థాయిలో ఘనత సాధించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ నిర్వహించిన జాతీయ సాహిత్య సదస్సులో ఆయన పరిశోధనాత్మక రచన "ప్రగతి నిరోధక శక్తులను వణికించిన బోయి భీమన్న శీర్షిక" ఉత్తమ పరిశోధన రచనగా ఎంపికైంది. ఈ సందర్భంగా, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ప్రొఫెసర్ డాక్టర్ తరపట్ల



సత్యనారాయణ స్వామి ప్రసాద్‌ను శాలువా, గజమాలతో సత్కరించి జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భం లో ఆయ న మాట్లాడుతూ స్వామి ప్రసాద్ తెలుగు భాషా వికాసానికి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసిం చారు. పాఠశాల హెచ్ఎం సవితాల సుబ్రహ్మణ్యం హర్షం వ్యక్తం చేశారు. అలాగే, అభ్యుదయ రచయితల సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవికుమార్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కె వి వి సత్యనారాయణ తదితరులు స్వామి ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

## తాళ్ళరేవు మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలోని తాళ్ళరేవు మండలం దళిత యునై టెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక చేపట్టారు. సీనియర్ దళిత నాయకులుమాజీ జడ్పీ చైర్మన్ దున్నా జనార్దన్ రావు, ఓఎన్జిసి విశ్రాంత డిప్యూటీ జనరల్ మేనేజర్ రెడ్డి గిరిబాబులు ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నిక చేయబడ్డారు. అధ్యక్ష కార్యదర్శు లుగా కన్నీడి వెంకటరమణ, కుసుమ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కమిటీ ఈశ్వరీబాయి, రొక్కం లోవరాజు సహాయ కార్యదర్శిగా నేమాల నాగార్జున, కోశాధి కారిగా విప్పర్తి శ్రీనివాసరావులను ఎన్నుకున్నట్లు ఎం డి యు డబ్ల్యూ ఏ మండల కార్యవర్గం తెలిపారు. మండలంలోని 17 పంచాయతీల నుండి దళిత సంఘాల పెద్దలు నాయకులు యువతీ యువకులు సమావేశమై కమిటీని ఐక్యంగా ఎన్నుకోవ డం జరిగింది. దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కల ప్రసాద్ బాబు, ఎంపీపీ రాయుడు సునీత, రాయుడు గంగాధర్, నూకరాజు, కాశీ లక్ష్మణస్వామి, వడ్డీ ఏడుకొండలు, పోతుల రత్నకుమారి, దడాల బుజ్జిబాబు, కాశీ లక్ష్మణస్వామి, దడాల జగదీశ్వరరావు, అప్పారావు, జక్కల చిన్నారి, రమేష్, షణ్ముఖ రాజు, తణుకు రాంబాబు, దుప్పి అదృష్టదీపుడు మండలంలోని అన్ని దళిత గ్రామాల నుండి నాయకులు పాల్గొన్నారు.

### టిబి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పిలుపునిచ్చారు. ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జడ్‌పి జంక్షన్ మీదుగా జ్యోతిబాపూలే విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబిని అంతం చేయగలం అన్న నినాదంతో ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిబి వ్యాధిపై అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నమని చెప్పారు.



## యానాం జిప్మెర్ ఆసుపత్రిలో క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన

**యానాం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతం యానాంలోని జిప్మెర్ ఆసుపత్రిలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని క్షయ వ్యాధి పై సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరత ఉందని ఆసుపత్రి ప్రధాన వైద్యులు ఆనంద్ రాజ్ మాట్లాడుతూ అన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల క్షయవ్యాధి సోకినవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, క్షయ వ్యాధి రాకుండా సరైన జాగ్రత్తలు పాటిస్తే క్షయ వ్యాధిని నివారణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు.ప్రజలకు అవగాహన కలిగేందుకు క్షయ వ్యాధిపై నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శన ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేగా సత్యానందరావు గెలుపుకు శ్రీశైలం పాదయాత్ర

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట ఎమ్మెల్యే గా బండారు సత్యానందరావు గెలిస్తే శ్రీశైలం పాదయాత్ర చేస్తామని మొక్కుకున్నట్లు మండలానికి చెందిన పలువురు నేతలు తెలిపారు. ఈ మేరకు ఆత్మకూరు నుండి అడ్డదారి నల్లమల అడవుల ద్వారా సుమారు 60 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి శ్రీశైలం చేరుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్నట్లు బడుగువానిలంకకు చెందిన టిడిపి సీనియర్ నేత దూలం రాంబాబు స్థానిక విలేకరులకు తెలిపారు. ఆ స్వామి కరుణ కటాక్షాలు నియోజకవర్గ ప్రజలు అందరి మీద ఉండాలని ఎమ్మెల్యే బండారు ఆకాంక్ష నేరవేరాలని కోరుకున్నట్లు నేత రాంబాబు తెలిపారు. ఆయన వెంట వివిధ గ్రామాలకు చెందిన పలువురు నేతలు ఉన్నారు.



## తాగునీటి కోసం మహిళల నిరసన



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా తాగునీనీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అమలాపురం మండలం వన్నెచింతల పూడి గ్రామానికి చెందిన పరపేట గ్రామస్తులు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద వారు నిరసన తెలిపారు. వన్నెచింతలపూడిలో ఒక వాటర్ ట్యాంక్ నుండి ఎక్కువ జనాభా ఉన్న 5 పేటలకు నీళ్లు ఇవ్వడంతో పరపేట ప్రజలకు నీళ్లు అందే పరిస్థితి లేదు. మంచినీళ్లు కావాలంటే 2 కిలోమీటర్లు దూరం వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది.గత సంవత్సరం పరపేటలో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. మొత్తం మీద వాటర్ ట్యాంక్ పనులు వేగవంతం గా జరిగాయి. చివరి దశలో ట్యాంక్ పూర్తి అయిన సరే ప్రారంభోత్సవానికి నోచుకోని పరిస్థితి ఏర్పడడంతో మహిళలు చేసేది ఏమి లేక అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని మంచినీటి కష్టాలు కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ ప్రారంభం చేయాలని, వేసవికాలం ప్రారంభం కావడంతో తాగునీటి కష్టాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున గ్రామంలో మహిళలంతా నూతన వాటర్ ట్యాంకు దగ్గర ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## పీ4 సర్వేలో నిజమైన పేదలకు
# అన్యాయం జరగకూడదు

### - కత్తిపూడి పంచాయతీ కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ4 సర్వేలో పేదలను గుర్తించే ప్రక్రియలో నిజమైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరుగ కూడదని, అందువల్ల సర్వేను, రీ సర్వేను పారదర్శకంగా పక్కాగా రుజు పద్ధతిలో నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని పంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయం 1, 2 లకు సంబంధించిన పీ సర్వేపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సవరణలు, మార్పులు, చేర్పులను, ప్రజజల అభిప్రాయాలను స్వీకరించేందుకు అనువుగా గ్రామ సభను సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సభలో సిబ్బందిని, గ్రామ ప్రజలనూ ఉద్దేశించి సర్వే ప్రాధాన్యతను, ఆవశ్యకతను సభికులకు వివరిస్తూ, సర్వే మార్గదర్శకాలను సర్వే సిబ్బందికి వివరిస్తూ భోళా శంకరుడు ప్రసంగించారు. పేదరికం లేని సమాజ స్థాపన, స్వర్ణాంధ్ర -2047 లక్ష్యంతో రానున్న ఐదేళ్లలో పేదరిక నిర్మూలన లక్ష్యంతో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పీ4 సర్వే ప్రక్రియనురాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. ఘహమన రాష్ట్ర సర్వతో ముఖ అభివృద్ధికి దిశానిర్దేశంగా నిలిచిన 'ఫ్రేమ్ వర్క్'లో జీరో పావర్టీ పీ4 పాలసీ అత్యంత ప్రాధాన్యత అంశగా పరిగణించి ఈ సర్వేకు శ్రీకారం చుట్టిందన్నా రు. రాష్ట్రంలోని నిరుపేదలు అందరకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో వున్న 20 శాతం మంది పేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయాలన్నది పీ4 సర్వే ఉద్దేశంగా భోళా ద్ష పేర్కొన్నారు. పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, జీవన ప్రమాణాల్లోద్ర్య అట్టడుగు స్థాయిలో వున్న 20 శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడం లక్ష్యమని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఇంటింటా సర్వే పారదర్శకంగా సర్వే జరపాలని సూచించారు. ఈ సర్వే కారణంగా ప్రభుత్వ పథకాల అమలుపై ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. సర్వేలో పేర్కొన్న 27 ప్రశ్నలకు సమా ధానాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలి అన్నారు. ఇప్పటికే సర్వే పరిధిలోనికి రాని పేదలు అందరినీ కూడా సర్వే పరిధిలోనికి తేవాలని సూచించారు.

## కబేళా సమస్యతో జనం సతమతం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుమారు 40 ఏళ్లుగా పట్టణ ప్రజలను ప్రయాణికులను నిత్యం వేధిస్తున్న సమస్య రామచంద్రపురం కబేళా. దీనిపై రామచంద్రపురం పట్టణవాసులు చోడవరం గ్రామస్తులు అనేకసార్లు ఉద్యమాలు చేశారు. కబేళాను తాత్కాలికంగా నిలుపుదల చేసిన పశు మాంసం విక్రయంతో రూ.లక్షలు సంపాదించే వ్యాపారులు కబేళాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పలువురు రాజకీయ నాయకుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా కబేళా వ్యాపారం కొనసాగుతోంది. రామచంద్రపురంలో పశ మాంసం వ్యాపారం చాపకింద నీరులా కొనసాగుతోంది. దీనిపై పలుమార్లు కేసులు నమోదు చేసినా ఫలితం లేదని ప్రయాణికులు, పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రపురం పట్టణం నుండి కాకినాడ వెళ్లే మెయిన్ రోడ్‌లో నిత్యం ఈ ప్రాంతంలో భరించలేని దుర్వాసన వెదజల్లు తోంది. రామచంద్రాపురం కాకినాడ వెళ్లే బస్సులు ఎక్స్ ప్రెస్ బస్సులు, మోటార్ వాహనాలు, ప్రయాణికులుతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. గతంలో కొత్తూరు రోడ్‌లో ఉండే ఈ కబేళాను నిర్వాహకులు నెమ్మదిగా పట్నంలోని బైపాస్ రోడ్డుకు తరలించారు. వారి వ్యాపారానికి అనుకూలంగా ఉండడంతో 40 ఏళ్లుగా ఇక్కడ కబేళా కొనసాగుతోంది.

## ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో జల దినోత్సవం నిర్వహణ




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి హాజరయ్యారు. ముఖ్య వక్తగా ప్రముఖ న్యాయవాది భవరాజు పద్మావతి పాల్గొని విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సహాయంతో వివరణాత్మకంగా ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతి శ్రీ మాట్లాడు తూ, నీటి నిర్వహణ, దాని వినియోగ పరిరక్షణ ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా, భవరాజు పద్మావతి గారు నీటిపై ఉన్న చట్టాలు, వాటి అమలు ప్రాధాన్యతపై ప్రాముఖ్య తను సూచిస్తూ తమ ఉపన్యాసాన్ని అందించారు. నీటి సంరక్షణ, చెరువులు, నదులను పరిరక్షించడంపై సమగ్ర అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక గొప్ప వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డా ఎం నానిబాబు, డా డి అజయ్ రతన్, డా కె జోసెఫ్ స్టీఫెన్, డా హారిక, డా మధు బాబు, డా శ్రీరామ రాజు, మహమ్మద్ నదీమ్, డా విజయశ్రీ, రాధామాధవి, డా గోపి, మణికంతేశ్వర రెడ్డి, ఎస్తరు రాణి, దుర్గాభవాని తదితర విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఇతర విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. "నీరు – మన భవిష్యత్" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ నీటి పరిరక్షణ కోసం కృషి చేయాలని హితవు పలికారు.

## ప్రముఖ తెలుగు క్రైస్తవ పాస్టర్
# ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు ప్రముఖ క్రైస్తవ పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మృతికి తోటపేట క్రైస్తవ యువ కులు సాధనాల వెంకట శివరామకృష్ణ ఆధ్వర్యం లో నివాళులర్పించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ సమాజానికే కాకుండా దేశ రాష్ట్ర ప్రజలకు ఒక మంచి సందేశాన్ని ఇచ్చే వారని, క్రైస్తవ సమాజం కోసమే కాకుండా ప్రజల జీవన విధానంలో జరిగే ఇతర సంఘటనలను గురించి కూడా ఆయన వివరిస్తూ సమాజానికి ఒక మంచి చేరవేయాలి అనే ఒక ఉద్దేశంతో అనేక సమావేశాలలో ప్రసంగాలు చేసే వారిని గుర్తు చేసుకున్నారు. అటువంటి వ్యక్తులను సమాజం కాపాడుకోవాలని, చాలాసార్లు అనేక రకాలుగా ఆయనకు బెదిరింపులు వచ్చాయని, ఆయనే స్వయంగా సోషల్ మీడియా ద్వారా ప్రజలతో పంచుకున్నారని అన్నారు. మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించగా క్రైస్తవ సంఘాలు ఆయన మరణాన్ని చూసి అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. సమాజానికి నిజాలను చేరవేసే వ్యక్తులను ఇలానే చంపేస్తారా అని పాస్టర్ జేమ్స్ రాజమండ్రిలో మాట్లాడారు. ప్రభుత్వాలు స్పందించి సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చే వ్యక్తులపై ఇలాంటి దాడులు చేయడం బాధాకరమని క్రైస్తవ సంఘాలు ఆరోపిస్తున్నాయి. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు ఉన్నాయి ప్రభుత్వాలు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సంఘాలు కోరుతున్నాయి.

# జీవిత బీమా... మన జీవితానికి ధీమా

### - బి.శంఖవరం ఎస్బీఐ మేనేజర్ సునీల్‌కుమార్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మనం మన భవిష్యత్తు భద్రత కొరకు ముందు చూపుతో వ్యక్తిగతంగాను, సమూహంగాను చేయించుకున్న జీవిత బీమా పథకాలే మనకు ఆపద సమయంలో ధీమాగా నిలుస్తాయని భారతీయ స్టేట్ బ్యాంకు మేనేజర్ కుడితాడి సునీల్ కుమార్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం స్టేట్ బ్యాంకులో లబ్ధిదారులకు బీమా ప్రయోజన సొమ్ములను పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇటీవల కాలంలో ప్రమాదంలో మరణించిన శృంగవరం గ్రామానికి చెందిన కొల్లు లోవసత్తిబాబుకు ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం లబ్ధి రూ. 2 లక్షల భీమాను లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక భద్రతకు భీమా తప్పనిసరిగా అవసరం అవుతుందని వివరించారు. ఇటువంటి వైయుక్తిక, కుటుంబ ప్రయోజన ఆర్థిక భరోసా ఇచ్చే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు నా హయాంలో పది మందికి పాలసీలు అందజేసానని తెలిపారు. పిఎమ్జేజేబివై పథకంలో మనం ఏడాదికి రూ. 436 రూపాయలను వాయిదాగా చెల్లిస్తే ఆపై సహజ మరణం తర్వాత రూ. 2,000,00లు నామినికి పథకం ప్రయోజన లబ్ధిగా అందుతాయని వెల్లడించారు. ఈ పథకం 18 నుంచి 50 సంవత్సరాల వయసు పరిమితి వారికి వర్తిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ మేనేజర్ పి.ప్రతాప్ కుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన విద్యా సంవత్సరానికి సెలవుల క్యాలెండర్‌కు
# ఆమోదం తెలిపిన పుదుచ్చేరి ప్రభుత్వం

### - యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్

**యానాం (పుదుచ్చేరి), విశ్వం వాయిస్ న్యూస్:** పుదుచ్చేరి వ్యాప్తంగా నాలుగు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు మరియు ఉన్నత పాఠశాలలకు వచ్చే విద్యా సంవత్సరం గాను ఆయా ప్రాంతాల వారీగా సెలవులు క్యాలెండర్ నీ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు గతంలో ఉపాధ్యాయులు సంఘం తరుపున తనకి ఒక నివేదిక ఇవ్వడం జరిగిందనీ దానికి సంబందించిన అధికారులకు కూడా అదే సమస్యను తెలియపరచడం జరిగింది. ఈ విద్యా సంవత్సరానికి సంబందించిన కేలండర్ ప్రకారం గతంలో యానాం లో విద్యార్దులు రీజినల్‌గా వచ్చే పండగలకు సెలవు లేకపోవడం ఒక వేళ సెలవు ప్రకటించిన కానీ మళ్ళీ దానికి సంబంధించి వేరే ఒక రోజున పని దినంగా ప్రకటించడం జరిగేది. ఇప్పుడు దానికి అనుగుణంగా ఈ సమస్యను ఈ సమావేశాల్లో కూడా విద్య శాఖ మంత్రిని కోరడం జరిగిందనీ, సమావేశాల్లో ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. విద్యార్దులు సమస్య పై పుదుచ్చేరి ప్రభుత్వం స్పందించిన తీరుపై విద్యశాఖ మరియు హోం మంత్రి నమశ్శివయం గారికి యానాంలో ఉన్న విద్యార్దులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తరుపున ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా దొమ్మేటి జయంతి వేడుకలు

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యా ప్రదాత, అభాగ్యుల పాలిట పెన్నిధి, సంఘ సంస్కర్త, బలహీన వర్గాల ఉన్నతికి కృషి చేసిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి 172వ జయంతి వేడుకలలో భాగంగా మండలంలోని మడికి శివారు మళ్లవానితోటలో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పంపన అంజిబాబు నివాసం వద్ద ఆయన ఆద్యక్షతన పెద్ద ఎత్తున సంఘ నాయకులు హాజరై దొమ్మేటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంజిబాబు మాట్లాడుతూ ఐక్యతతో అంతా కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని సంఘం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. పాఠశాల వద్దే భోజన ఏర్పాట్లు చేసి విద్యను అందించిన ఘనత దొమ్మేటి సొంతమని పేర్కొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ పునఃనిర్మాణానికి రొంగల 50,116 రూపాయలు విరాళం

**- ఆలయకమిటీ సభ్యులు అభినందనలు.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** పశ్చిమగోనగూడెం గ్రామస్తులు రొంగల ఎరకయ్య భారతి దంపతులు మంగళవారం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణానికి 50,116 రూపాయలు విరాళాన్ని అందజేసినట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా స్వర్గీయ దూలం సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సతీమణి గంగ, కుమారుడు సత్తిబాబుసత్యవేణి దంపతులు 25వేల రూపాయలు విరాళం ఇచ్చారన్నారు. స్వర్గీయ నామాల నాగేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య మంగతాయారు 25వేల రూపాయలు, కేతినేని సుదర్శనరావు సుజాత దంపతులు10,116 రూపాయలు, విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రొంగల శ్రీనివాస్, ఆలయకమిటీ సభ్యులు నీరుకొండ బాబ్జి, బదిరెడ్డి దొర, కోలా వీరేష్, కేతిరెడ్డి అశోక్, కట్ట రాజబాబు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ జిల్లా 316బి గవర్నర్ గా న్యాయవాది లయన్ వజ్రపు కోటేశ్వరరావు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** 2025-26 సంవత్సరానికి ప్రతిష్టాత్మక లయన్స్ జిల్లా 316 బి గవర్నర్ గా ప్రముఖ సీనియర్ న్యాయవాది లయన్ వజ్రపు కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. యానాం లోని పెద్దిరెడ్డి కృష్ణ వినాయకరావు కాపు కల్యాణ మండపంలో జరిగిన ఎన్నికల్లో లయన్ వజ్రపు కోటేశ్వరరావును గవర్నర్ గా ఎన్నుకున్నారు. అలాగే లయన్ సి.శ్రీనివాసరావు 1 వ జిల్లా గవర్నర్ గా,లయన్ పి. యు.ఉమామహేశ్వరరావును 2 వ వైస్ జిల్లా గవర్నర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత జిల్లా గవర్నర్లు,జిల్లా నాయకులు పాల్గొ న్నారు. రాజమండ్రికి చెందిన వారు గవర్నర్ గా ఎన్నికవ్వడం చాలా గొప్ప విషయమని జిల్లా గవర్నర్ ఇవివి ఈశ్వర్ కుమార్ లయన్ వజ్రపు కోటేశ్వరరావును అభి నందించారు. కార్యక్రమంలో టి.లక్ష్మారెడ్డి సంధానకర్తగా వ్యవహరించారు.



## టిఎన్టియూసి రాష్ట్ర కమిటీ సభ్యులుగా - తెలగంశెట్టి

**ఎన్డీఏ నాయకులకు కృతజ్ఞతలు.- తెలగంశెట్టికి పలువురు అభినందనలు**





**కోరుకొండ విశ్వం వైయస్ న్యూస్:** తెలుగుదేశంపార్టీ ఆదేశాలకు అనుగుణంగా ఎన్డీఏ నాయకులతో కలిసి పార్టీ తనకి అప్పగించిన టిఎన్టియుసి రాష్ట్ర కమిటీ పదవికి వన్నె తెస్తానని కాపవరం మాజీ సర్పంచ్ తెలగంశెట్టి వెంకటలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి అహర్నిశలు శ్రమించి, ప్రజలతో మమేకమైన నాయకులకు తెదేపా ఎప్పుడు సముచిత స్థానం కల్పిస్తుందనడానికి తానే ఒక ఉదాహరణ అని తెలగంశెట్టి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో తనను టిఎన్టియుసి రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశానుసారం నడుచుకుంటూ, పార్టీకి, పదవికి వన్నెతెచ్చే విధంగా ఎన్డీఏ నాయకులతో మమేకమై ముందుకు సాగు తానన్నారు. వెంకటేశ్వరస్వామి తమ అధినాయకుడు చంద్రబాబుకు పునర్జన్మ ప్రసాదించాలని, ఆ స్వామి ఆశీస్సులు ఉన్నంతవరకు, తెలుగుదేశం పార్టీకి, రాష్ట్రానికి ఎటువంటి డొకలేదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి టూర్ ప్రోగ్రాం కన్వీనర్ పెందుర్తి వెంకటేష్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తల, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్ కి అభినందనలు తెలియజేశారు.

## టి.ఏ.సి ట్రైబల్ అడ్వైజర్ కమిటీ భవనం తక్షణమే నిర్మించాలి

**- ఆదివాసీ జేఏసీ డిమాండ్**




**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రామన్న దొర అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు జిల్లా, రంప చోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, ఇందుకూరు 1లో జరిగిన సమావేశంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ... ఆదివాసీ టీ.ఏ.సి ట్రైబల్ అడ్వైజర్ కమిటీ భవనం తక్షణమే అమరావతిలో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీ పోరాట యోధులు ఫలితంగా వచ్చిన ఆదివాసీ హక్కులు,చట్టాలు, జీవోలు భవిష్యత్తులో కనుమరుగే ప్రమాదం ఉందన్నారు.కావున ఆదివాసి హక్కులు,చట్టాలు, జీవోలకు భంగం కలగకుండా పరిరక్షణ కోసం ఆదివాసి టీ.ఏ.సి ట్రైబల్ అడ్వైజరి కమిటీ కృషి చేయాలన్నారు.కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి టి.ఏ.సి ఆదివాసీ ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేసి,టి.ఏ.సి ఆదివాసీ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ భవనం అమరావతిలో నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చవలం శుభకృష్ణ దొర,ఆదివాసీ జేఏసీ సంయుక్త రాష్ట్ర కార్యదర్శి మడకం వర ప్రసాద్ దొర, ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వర రావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయి రామ్ రెడ్డి,బిజెపి మండల కార్యదర్శి నడిపూడి భాను శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె బాటలో "జన" ప్రభంజనం

**ప్రజలకోసం పల్లెబాట పట్టిన ఎమ్మెల్యే బలరామకృష్ణ**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలోభాగంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్రగా సాగారు. అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమ స్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ గడచిన 10 నెలల్లో విద్య, వైద్యం, వ్యవసాయం తదితర అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశామని అలాగే ఐటిఐ కళాశాల, అలాగే డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుష్పవతి వేడుకలో పాల్గొన్న పెందుర్తి అభిరామ్



**సీతానగరం విశ్వం వాయిస్**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామ టిడిపి నాయకులు ఉండవల్లి తాతారావు కుమార్తె పుష్పవతి అయిన సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ ఆ వేడుకలో పాల్గొని ఆ బిడ్డను ఆశీర్వదించారు

## డి.ఫార్మసీ విద్యార్థిని అంజలి ఆత్మహత్యా యత్నంపై విచారణ జరపాలి

- లైంగికంగా వేధించిన డాక్టర్ దీపక్ పై చర్యలు తీసుకోవాలి
- సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం శోచనీయం..
- ఇటువంటి ఘటనలపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు
- న్యాయం జరిగే వరకు పోరాడతాం
- పీడీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వికాస్ ఫార్మసీ కాలేజీలో చదువుతూ నగరంలోని ఒక హాస్పిటల్లో ఇంటర్నన్ షిప్పు చేస్తున్న విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని పీడీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేసారు. లైంగిక వేధింపులకు పాల్పడిన డాక్టర్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాసన్నగూడెంకి చెందిన ఒక విద్యార్థిని వికాస్ ఫార్మసీ కాలేజీలో బి ఫార్మసీ చదువుతూ, చివరి సంవత్సరం కావడంతో స్థానిక ప్రయివేటు హాస్పిటల్ లో ఇంటర్న్ షిప్ చేస్తోంది ఇదే హాస్పిటల్లో పిఆర్ఓగా ఉన్న డాక్టర్ దీపక్ ఈ అమ్మాయిని గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నట్టు, హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడంతో రెండుసార్లు ఆమెను డా : దీపక్ కొట్టినట్లు, దాంతో తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం రాత్రి నియో వెక్ 10 అనే ఇంజక్షన్ను ఎక్కించుకొని ఆసుపత్రిలోనే ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు సదరు విద్యార్థిని సూసైడ్ లెటర్ రాసింది. ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లే జంక్షన్ దగ్గర ధర్నా నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టీస్ అంటూ నినాదాలతో మానవహారం నిర్వహించారు. పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్కుమార్ కి విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తూ విషయం ఆయన దృష్టికి తెచ్చారు. సూసైడ్ లెటర్ గా చెప్పబడే డైరీలో కాగితాల జిరాక్స్ కాపీలను చూపించారు. సూసైడ్ లెటర్ గా చెప్పబడే డైరీలో కాగితాల జిరాక్స్ కాపీలను చూపించారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ 72గంటల తర్వాత ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం, బాధాకరం అని అన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో విద్యార్థినిలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరిగే అకృత్యాలకు అంతులేకుండా పోతోందని అన్నారు. మూడు రోజులక్రితం యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే, ఈ ఘటన వెలుగులోకి రాలేదంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు రెండు గంటలకు పైగా ధర్నా చేస్తున్నపుడు కూడా ప్రభుత్వ స్పందన ఏమాత్రం కనిపించకపోవడం వింతగా ఉందని ఆయన వాపోయారు. విద్యార్థి సంఘాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేనే ఐఎన్టీయూసీ ఒరిజనల్ జిల్లా అధ్యక్షుడుని

- ముసుగులో గుద్దులాట ఎందుకు వాసంశెట్టి గంగాధరం?
- వైసీపీ జెండా పట్టుకుని కాంగ్రెస్ కండువా కప్పుకోవడం సరికాదు
- ఐఎన్టీయూసీ కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంస్థ అనేది జగమెరిగిన సత్యం
- వైసీపీ కార్మిక సంఘం మూసేశారా? ఏంటీ?
- కాంగ్రెస్ ను కబ్జా చేయాలని చూస్తున్న వైసీపీ నాయకులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైసీపీ నాయకుడు వాసంశెట్టి గంగాధరం ముసుగులో గుద్దులాట విధానం మానుకుని కాంగ్రెస్ పార్టీ లో నేరుగా చేరాలని ఐఎన్టీయూసీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు జె.టి.రామారావు సూచించారు.వైసీపీ జెండా పట్టుకుని కాంగ్రెస్ కండువా కప్పుకోవడం గంగాధరానికి తగదని హితవు పలికారు. ఐఎన్టీయుసి అనేది కాంగ్రెస్ అనుబంధ కార్మిక విభాగమని అందరికీ తెలుసని,కాని వాసంశెట్టి గంగాధరం దీనికి కొత్త భాష్యం చెబుతున్నారని మండిపడ్డారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జె.టి.రామారావు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం మూసేశారా ఏంటీ? ఆ పార్టీలో ఉన్న వాసంశెట్టి గంగాధరం కాంగ్రెస్ అనుబంధ కార్మిక విభాగం ఐఎన్టీయూసీలో చేరారని నిలదీశారు. ఐఎన్టీయుసి తూర్పు గోదావరిజిల్లా అధ్యక్షుడుగా గంగాధరం చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. అతను కార్మికులను,ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వైసీపీ పని అయిపోవడంతో ఆ పార్టీకి చెందిన వాసంశెట్టి గంగాధరం, ఎన్.వి.శ్రీనివాస్ వంటి నాయకులు దొడ్డిదారిన కాంగ్రెస్ లో చేరడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగా ఐఎన్టీయూసీని వాడుకోవాలని చూస్తున్నారని రామారావు మండిపడ్డారు. వైసీపీ నాయకులు కాంగ్రెస్ ను కబ్జా చేయాలనుకుంటే కుదరదని స్పష్టం చేశారు. గంగాధరం కాంగ్రెస్ లో చేరితే ఆయనకు జిల్లా అధ్యక్షుడు పదవికన్నా రాష్ట్ర ఐఎన్టీయూసీ పదవి ఇప్పిస్తామని జె.టి.రామారావు ఆఫర్ చేశారు. వైసీపీ పాలనలో జివికె,హార్లిక్స్ ఫ్యాక్టరీ తదితర సంస్థలు మూసేస్తుంటే ఈ సోకాల్డు వైసీపీ కార్మిక నాయకులు ఏం చేశారని నిలదీశారు. వైసీపీ నాయకుడు వాసంశెట్టి గంగాధరం తన స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టు కుంటున్నారని ధ్వజమెత్తారు. వాసంశెట్టి మీద రేపు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నట్లు జె.టి.రామారావు తెలిపారు. విలేకరుల సమావేశంలో బండారు వెంకన్న,కాలే సారంగధర్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ముఖ ద్వారం ఆధునీకీకరణకు శంకుస్థాపన

- రూ.5.30 కోట్ల రుడా నిధులతో నగరంలో అభివృద్ధి పనులు
- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగరంలో రూ. 5.30 కోట్ల రుడా నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఆర్ట్స్ కళాశాల ప్రధాన ప్రవేశ ద్వారం ఆధునీకీకరణకు మంగళవారం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో చారిత్ర కలిగిన ఆర్ట్స్ కళాశాలతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయులకు అనుబంధం ఉందని, ఇక్కడ చదివిన వారు ఉన్నతస్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. అంతటి వారసత్వ చరిత్ర కలిగిన ఈ కళాశాలలో చదువుకునే విద్యార్థులు గర్వంగా భావించే విధంగా ఫీల్ గుడ్ భావనతో కళాశాలకు రావాలని కళాశాల ప్రవేశ ముఖ ద్వారం ఆధునీకీకరణకు రుడా నిధులు రూ.20 లక్షలు మంజూరు చేసిన రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. కంబాల పార్కు సమీపంలోని మదర్ థెరీసా పార్కులో రుడా నిధులతో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు,ఆయనతో కలిసి పోరాటం చేసిన విప్లవ వీరుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రుడా నిధులతో అవసరమైన చోటే అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. గత వైసీపీ పాలనలో ఆర్ట్స్ కళాశాలలో గ్యాలరీ నిర్మించి ఆటలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారని, విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగేలా ఉన్న ఆ పిచ్చి నిర్ణయాన్ని టీడీపీ, జనసేన బీజేపీ తీవ్రం వ్యతిరేకించాయని విద్యార్థులు కూడా రోడ్డెక్కి ఆందోళన చేయడంతో ఆ నిర్ణయం వెనక్కి తీసుకున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తు చేశారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అడిగిన వెంటనే ఆయన సూచనతో ఆర్ట్స్ కళాశాల ప్రవేశ ముఖ ద్వారం సంప్రదాయ పద్ధతిలో డిజైన్ చేయించి నిర్మించే ఏర్పాట్లు చేశామని చెప్పారు. రుడా పరిధిలోమరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె. మాట్లాడుతూ 172 సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన ఈ కళాశాల ముఖ ద్వారం ఆధునీకీకరణకు రుడా నిధులు రూ. 20 లక్షలు, మ్యాచింగ్ గ్రాంట్ గా తాము రూ.12 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. దేశంలో నాక్ ఎ.ప్లస్ సాధించిన ఏకైక కళాశాల ఆర్ట్స్ కళాశాల అని చెప్పారు. దీనిలో 7 వేలమంది విద్యార్థులు, 250 మంది అధ్యాపకులు, 150 మంది సహాయ సిబ్బంది ఉన్నారని ఆయన తెలిపారు. చరిత్ర కలిగిన ఈ కళాశాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి సహకరిస్తున్నందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ శెట్టిబలిజ సంక్షేమ - అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిడిపి నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, మాజీ కార్పొరేటర్లు బొమ్మనమైన శ్రీను, కడలి రామకృష్ణ, నాయకులు జక్కంపూడి అర్జున్, దాస్యం ప్రసాద్, మళ్ల వెంకట రాజు, సలాది ఆనంద్, బర్ల గిరిజ, తాడేపల్లి ఫణీంద్ర, సాయి, ఆదారి లక్ష్మీ నారాయణ, ముళ్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ వచ్చేది.. రాజమండ్రి సెంట్రల్ జైలుకే...

- లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు బయటికి వెలికితిస్తాం
- జగన్ హయాంలో పంటలకు ఇన్సూరెన్స్ చెల్లించక రైతులు నష్టపోయారు
- పుష్కరాలకు రాజమండ్రి చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జగన్ వచ్చేది.. రాజమండ్రి సెంట్రల్ జైలుకే..అని రానున్న రోజుల్లో లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు బయటికి వెలికితిస్తాం అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హితవు పలికారు.గోరంట్ల ఇంటి వద్ద పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న మాజీ సీఎం జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడాడు. మరో మూడేళ్ల తర్వాత అధికారంలోకి వస్తానని జగన్ అంటున్నాడు,జగన్ వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకే...లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయి. జగన్ హయాంలో పంటలకు ఇన్సూరెన్స్ కూడా చెల్లించక రైతులు వేల కోట్ల నష్టపోయారు. జగన్ హయాంలో గ్రామాల్లో ఒక రోడ్డు కూడా వేయలేదు. జగన్ మళ్ళీ జైలు ఊచలు లెక్కించాల్సిందే,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం సహాయ నిధి నుంచి ప్రజలను ఆదుకుంటున్నాము.మేలో తల్లికి వందనం, జూన్ లో అన్నదాత సుఖీభవ అమల చేయబోతున్నాం,రానున్న పుష్కరాలకు రాజమండ్రి చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందెల ప్రణాళికలు వేస్తున్నాము,రాజమండ్రిలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరగబోతుంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో ఇప్పటికే మాట్లాడాను,గతంలో వైసిపి కార్యాలయానికి రాజమండ్రిలో అధికారులు తక్షణమే స్థలం ఇచ్చేశారు.టిడిపి కార్యాలయం కోసం స్థలం అడుగుతుంటే అధికారులు ఇవ్వడం లేదు, ఈ పత్రికా సమావేశంలో ఎం.పీ.పీ వెలుగుబంటి ప్రసాద్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, కురుకూరి కిషోర్, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, పందూరి అప్పారావు,యార్లగడ్డ శేఖర్, దండమూడి ప్రసాద్, చెక్కపల్లి మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలికల పాఠశాల లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లోని కస్తూరిబా బాలికల పాఠశాల నందు రానున్న విద్యా సంవత్సరం కి గానూ అడ్మిషన్లకు దరఖాస్తుల చేసుకునే విద్యారిన్లులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.రానున్న విద్యా సంవత్సరం కి గానూ పాఠశాలలో 6వ తరగతి లో 40 సీట్లు,7వ తరగతి లో 2 సీట్లు,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో (సి ఈ సి) గ్రూప్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ సీట్లు దరఖాస్తు ను విద్యార్థులు ఆన్లైన్ లో చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం దరఖాస్తు ప్రక్రియ ఈనెల 22వతేది నుండి మొదలు అయిందని వచ్చే నెల ఏప్రిల్ 11వ తేదీ వరకు గడువు ఉందని అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ సెంటర్ మరియు మీ సేవ కేంద్రాల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.ఆన్లైన్ చేయని విద్యార్థుల దరఖాస్తులు పరిగణన లోకి తీసుకోవడం ఉండదని ఆమె తెలిపారు.

### కూనవరం కేజీబీవీ బాలికల పాఠశాల,కళాశాల లో నూతన ప్రవేశాలకు
# దరఖాస్తులు ఆహ్వానం - ప్రిన్సిపల్ సున్నం స్వరాజ్యం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో, కూనవరం కస్తూరిబా బాలికల పాఠశాల, కళాశాలలో నూతన ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ సున్నం స్వరాజ్యం గారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 2025-26 విద్య సంవత్సరానికి గాను బాలికలకు 6వ తరగతి 40 మంది, అలాగే కళాశాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో హెచ్ ఇ సి గ్రూపులో 40 సీట్లు ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. అలాగే 6-10వ తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో బోధన తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఖాళీల భర్తీకి ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తులు ది. 22/03/2025 నుండి 11/04/2025 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె ప్రకటనలో తెలిపారు. వివరాలకు 8008586138, 9640162227, 9493747084 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని, ఆన్లైన్ దరఖాస్తు కొరకు ఏపి కేజీబీవీ వెబ్సైట్ ను సందర్శించవలెను.



# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై ఎటువంటి అపోహాలు, అసత్యాలు సృష్టించవద్దు

**సోషల్ మీడియాలో ప్రచురించవద్దు.**
**పాస్టర్ మృతి పట్ల ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ కొనసాగిస్తున్నాం.**
**విచారణ జరుగుతుంది త్వరలోనే నిజానిజాలను వెలికి తీస్తాం.**



మంగళవారం ఉదయం తెల్లవారుజామున కొంతమూరు -ఆటోనగర్ మధ్య నయర పెట్రోల్ బంక్ ఎదురుగా హైవే ప్రక్కన ప్రముఖ క్రైస్తవ బోధకుడు ప్రవీణ్ ప్రగడాల యాక్సిడెంట్లో మృతి చెందిన కేసులో, అనుమానాస్పద మృతిగా పలువురు ఆరోపణలు చేస్తున్న నేపధ్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పారదర్శకంగా, ఎటు వంటి డివియేషన్స్ లేకుండా కేసును సరైన పద్ధతిలో విచారణ కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఇతరుల మనోభావాలు, మానాభి మానులు దెబ్బతినేలాగానీ కుల,మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు, అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా సామాజిక మధ్యమాలలో తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చ కొడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు ఉన్నాయని గుర్తిస్తే, వారిపై కేసు నమోదు చేసి, కోర్టు ఎదుట హాజరు పరుస్తాం అని ఆయన అన్నారు.

# అచ్చమైన స్త్రీవాది రాయప్రోలు

**- ప్రసిద్ధ కవిత్రి కండెపు సునీత**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు కవిత్వంలో స్త్రీకి తగిన గౌరవం ఇచ్చి,కథానాయికలను సాధారణ యువతులుగా, చిత్రీకరించిన అచ్చమైన స్త్రీవాది రాయప్రోలు సుబ్బారావుని ప్రసిద్ధ కవిత్రి కండెపు సునీత అన్నారు. ఆంధ్ర మహిళా సభ మరియు సంహిత డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు కవుల రచనలలో స్త్రీ పాత్ర పై సదస్సు నిర్వహించిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ,తెలుగుసీమ సొగసును,తెలుగువారి ఆచారాలు,భాష,భావ గంభీరలతో పాటు ఆంధ్ర ప్రాభావాన్ని మనోహరంగా పదాలతో కూర్పు చేసే ఘనత ఆయనకే దక్కుతుందని ఆమె అన్నారు.ఈ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ పి.వి.బి సంజీవరావు మాట్లాడుతూ రాయప్రోలు గొప్ప జాతీయవాది అని తెలుగు జాతి అభిమానాన్ని, దేశభక్తి గేయాలు ద్వారా ఉత్తేజపరిచిన ఆధునిక కవి అన్నారు. సంహిత కళాశాల వ్యవస్థాపకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ సాధారణ స్త్రీకి దేవతా స్థానాన్ని ఇచ్చి అద్భుతమైన రచనలు చేసిన తొలి వ్యక్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ, తెలుగు అధ్యాపకులు పి. జయరాజ్,హర్షిత అనూహ్య తదితరులు పాలొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పోటీల్లో, విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ముఖ్య అతిథుల మీదగా అందజేశారు.

### స్వర్ణాంధ్ర పనితీరు అందరు
# ఆదర్శంగా తీసుకోవాలి

**వృద్ధుల సంక్షేమానికి స్వర్ణాంధ్ర కృషి అభినందనీయం**
**జిల్లా వృద్ధుల దివ్యాంగుల సంక్షేమ సంచాలకులు యు.రాజు ప్రశంసలు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
వృద్ధుల సంక్షేమం, వృద్ధాశ్రమ నిర్వాహణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ పనితీరు ప్రశంసనీయమని జిల్లా వృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఇన్చార్జి సహాయ సంచాలకులు యు.రాజు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వృద్ధులతో ముచ్చటించి వృద్ధులకు అందుతున్న సదుపాయాలు , సేవలపై వారిని ఆరా తీయడం ద్వారా స్వయంగా అడిగి తెలుసు కున్నారు. స్వర్ణాంధ్ర చేస్తున్న సేవలు గురించి నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు సహాయ సంచాలకులు రాజుకు వివరించారు. ఈ సందర్భంగా గత 27 సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ వృద్ధాశ్రమ అవార్డు పొందడం జిల్లాకు గర్వకారణం అని రాజు అన్నారు స్వర్ణాంధ్ర పనితీరు అందరు ఆదర్శంగా తీసుకోవాలని రాజు కోరారు. వృద్ధులకు,దివ్యాంగులకు కావలసిన ఉపకరణాల కోసం జిల్లా వృద్ధుల సంక్షేమ శాఖను సంప్రదించాలని రాజు తెలిపారు.ఈ సందర్భంగా రాజును స్వర్ణాంధ్ర వృద్ధులతో కలిసి నిర్వాహకులు రాంబాబు సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.
ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సిబ్బంది ధనలక్ష్మి, మీరాకుమారి, కొండలరావు, హరిప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పులో అభివృద్ధి వికాసం

**శారద కాలనీలో రూ.1. 79 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన**
**అన్ని ప్రాంతాల్లో ప్రగతి సాధనే లక్ష్యంగా పనుల నిర్వహణ**

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు నియోజకవర్గం అభివృద్ధి వికాసం వైపుగా పయనిస్తోందని, ప్రతి ప్రాంతంలో సమాన ప్రగతి సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శారద కాలనీల 2వ లైన్ నుంచి 20వ లైన్ వరకు సీసీ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి రూ.1.79 కోట్లతో అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గతంలో శారదా కాలనీలో ఎటువైపు చూసిన గుంతల, కదలని మురుగు కాలవలు, చెత్తాచెదారం కనిపించేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాంతాలను సమాన స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నివేదికలు సిద్ధం చేశామని తెలిపారు.ఈ మేరకు శారద కాలనీలోని 2వ లైను నుంచి 20వ లైను వరకు శారదా కాలనీ రూపురేఖలు మార్చబోతున్నామని పేర్కొన్నారు.

# రైతు నేస్తం ద్వారా రైతులకు రుణాలు

**- అధికారిక ఇంచార్జ్ శివకుమార్.**
**- దోసకాయలపల్లి సొసైటీ కంప్యూటరీకరణ.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** దోసకాయల పల్లి సొసైటీ ద్వారా 36 మంది రైతులకు1.74 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని అధికారిక ఇన్చార్జి ఏఆర్ శివకుమార్ తెలిపారు. మంగళవారం దోసకాయలపల్లి సొసైటీ ఆవరణలో శివకుమార్ ఆధ్వర్యంలో సర్వజన మహాసభ నిర్వహించారు. సందర్భంగా సీఈవో అప్పలరాజు సొసైటీ లావాదేవీలను రైతులకు వివరించారు. సొసైటీలో సుమారు 1కోటి 29 లక్షల 30వేల రూపాయలు రైతుల షేర్ ధనం ఉందన్నారు. సొసైటీ సుమారు 13.58 కోట్ల రూపాయలతో కార్య,కలాపాలు నిర్వహిస్తుందన్నారు. సుమారు 36 మంది రైతులకు రైతునేస్తం కింద1.74 రుణాలు 13 శాతానికి ఇచ్చామన్నారు. దోసకాయలపల్లి సొసైటీని పూర్తిగా కంప్యూటరీకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది కాకర సత్యనారాయణ, రైతులు మద్దిపాటి సత్యనారాయణ, గండికోట వెంకటరావు, చిన్న వీరస్వామి, గళ్ళ వరప్రసాద్, ముత్యాల వీరబ్రహ్మం, పాపారావు, పచ్చిపాల సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ మహిళా దినోత్సవం సంబరాలు

**- లైషా ఉత్సవ్-మహిళా శక్తికి గౌరవ వేదిక**
**- లయన్ డి.వి.ఎస్ లక్ష్మి**






**సికింద్రాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:**
లైషా ఉత్సవ్ - మహిళా శక్తికి గౌరవ వేదిక అని లయన్ డి.వి.ఎస్ లక్ష్మి అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఎ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని "లైషా ఉత్సవ్" ను లయన్స్ భవన్, సికింద్రాబాద్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా లయన్ డి.వి.ఎస్ లక్ష్మి (ఎం జె ఎఫ్) హాజరయ్యారు. గౌరవ అతిథులుగా లయన్ గీతా దీపా రెడ్డి (ఎం జె ఎఫ్), లయన్ ప్రభావతి (ఎం జె ఎఫ్), లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణ వేణి పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లయన్ రేఖా జహూర్కర్ (ఎం జె ఎఫ్), మహిళా ఉత్సవ్ కమిటీ సభ్యురాలిగా తన ఆలోచనలు పంచుకున్నారు."స్త్రీ సమ్మాన్ - మహిళా ఉత్సవ్, ఛూయే ఆస్మాన్" అనే నినాదంతో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఎ ఆధ్వర్యంలో జరిగిన లైషా ఉత్సవ్ ఎంతో ఉత్సాహభరితంగా, అర్థవంతంగా జరిగింది. ముఖ్య అతిథి లయన్ డి.వి.ఎస్ లక్ష్మి మాట్లాడుతూ ఒక్క మహిళ ఎదుగుదల అంటే ఒక్క కుటుంబ అభివృద్ధి అన్నారు.ఈ కార్యక్రమం మహిళా శక్తిని వెలుగులోకి తెచ్చే విధంగా సాగడం ఎంతో ప్రేరణదాయక మని తెలిపారు.ఈ ఉత్సవం మహిళల ప్రతిభను గౌరవించేందుకు,వారి ఆత్మ విశ్వాసాన్ని పెంపొం దించేందుకు, సమాజానికి వారి సమగ్ర సహకారాన్ని గుర్తించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అద్భుతమైన నాటి నటిరోజా రమణి తో పాటు పలువురు ప్రతిభావంతులైన మహిళలను సన్మా నించడంతో పాటు, వంటల పోటీలు, ఆటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, బహుమతుల పంపిణీ వంటి ఆకర్షణీయమైన కార్యాక్రమాలు నిర్వ హించాయి.మహిళలలో సామర్థ్యం, సృజనాత్మకత, సమాజ సేవపై నమ్మకాన్ని పెంపొందించడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. గౌరవ అతిథి లయన్ గీతా దీపా రెడ్డి "స్త్రీ గౌరవం - సమాజ మహిమ" అనే స్ఫూర్తితో, ప్రతి మహిళ ఎదిగే దారిలో ముందుకు సాగాలని లయన్స్ ఇంటర్నేషనల్ ఆశిస్తోంది న్నారు.కార్యక్రమ నిర్వాహకురాలిగా లయన్ టి. నైనాదేవి (ఎం జె ఎఫ్), సహ-నిర్వాహకురాలిగా లయన్ లక్ష్మి సోమయాజులు (ఎం జె ఎఫ్) వ్యవహరించారు. ఈ వేడుకలో లయన్ కె. శోభావతి (పిఎంజేఎఫ్)లయన్ సంజుక్తా సేన్ సమగ్రంగా వ్యవహరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంజలి ఆత్మహత్యాయత్నానికి కారకుడైన దీపక్ కు శిక్షపడేలా చేస్తాం



- పరారిలోఉన్న దీపక్ కోసం పోలీసులు గాలిస్తున్నారు
- కూటమి ప్రభుత్వంలో ఏసోదరికి అన్యాయం జరగనివ్వం
- వైసీపీ నాయకులు దీన్ని రాజకీయ చేయవద్దు
- వైసీపీ పాలనలో ఇలాంటివి ఎన్నో జరిగాయి మరిచారా
- అంజలి కుటుంబానికి న్యాయం చేస్తాం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజలిని,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఫార్మాసిస్టుగా చేస్తున్న అంజలి ఆత్మహత్యాయత్నం చేసుకోడానికి కారకుడైన డాక్టర్ దీపక్ కు శిక్ష పడేలా చేస్తామని, పరారీలో ఉన్న దీపక్ కోసం పోలీసులు గాలిస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.మంగళవారం సాయంత్రం అంజలి చికిత్స పొందుతున్న ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు.అంజలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంజలికి ఈ పరిస్థితి కలగడానికి కారకుడైన డాక్టర్ దీపక్ కుటుంబ సభ్యులతో సహా పరారీలో ఉన్నాడని,అతను ఎక్కడ ఉన్నా పోలీసులు అరెస్టు చేస్తారని భరోసా ఇచ్చారు.ఇప్పటికే ఆసుపత్రి యాజమాన్యం దీపక్ ను తొలగించిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క సోదరికి అన్యాయం జరగకుండా చూస్తామని, మహిళల పట్ల తప్పుగా ప్రవర్తించేవారిని కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.వైసీపీ నాయకులు ఈ సంఘటనను రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. ఇలాంటి సమయంలో ఏం చేయాలో, బాధి తురా లికి, ఆమె కుటుంబానికి ఎలాంటి న్యాయం చేయాలో సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుందని,కాని ప్రతిదాన్ని రాజకీయం చేయాలని చూడవద్దని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవు పలికారు.అయినా వైసీపీ పాలనలో ఇలాంటివి ఎన్నో జరిగాయని, అప్పుడు ఆ పార్టీ నాయకులు ఏం చేశారని నిలదీశారు.తమ కూటమి ప్రభుత్వంలో ఏ మహిళకు ఇబ్బంది కలిగినా అందుకు కారకులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు.అంజలి కుటుంబానికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారికి భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

### పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా
# ప్రభుత్వం గుర్తించాలి

**- పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సమావేశం డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య తూర్పుగోదావరి జిల్లా కమిటీ సమావేశం మంగళవారం స్థానిక పేపర్ మిల్ రోడ్డులో ఉన్న దువ్వూరి రామకృష్ణారావు ట్రస్ట్ సభా మండపంలో జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యామిజాల నరసింహ మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు పొదిలి నారాయణ మూర్తి, రాష్ట్ర పుష్కర కమిటీ అధ్యక్షులు తెన్నేటి సునీల్ శర్మ, జిల్లా అధ్యక్షులు మర్ల సీతారామ శాస్త్రి, గౌరవ సలహాదారు పురాణపండ మధు శర్మ, తూర్పు గోదావరి జిల్లా కార్య వర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ముఖ్య వక్తలు మాట్లాడుతూ పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇదే అంశం ప్రధాన ఎజెండాగా వడివడిగా అడుగులు ముందుకు వేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రమంతటా అన్ని జిల్లాల్లోనూ పురో హిత బ్రాహ్మణ సమాఖ్య విస్తరించనున్నట్లు వివ రించారు. 2027 లో జరిగే గోదావరి పుష్కరాలు, బ్రాహ్మణులకు గత పుష్కరాలలో ఎదురైన అనుభవాలపై చర్చించారు. రాబోయే పుష్కరాలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, అలాగే ప్రభుత్వ సహకారం గురించి సమావేశంలో సమాఖ్య పలు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక నిర్వహించారు.

### రోడ్డు ప్రమాదంలో ప్రముఖ పాస్టర్
# ప్రవీణ్ పగడాల మృతి...

**యాక్సిడెంట్ కాదు.. హత్య అంటూ రోడ్డుపై క్రైస్తవ సంఘాలు, దైవజనులు వ్యక్తం**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** హైదరాబాద్ చెందిన ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ పగడాల (45) మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కొంతమూరు హైవే సమీపంలో జరిగిన దుర్ఘటనలో ఆయన మృతిచెందినట్టు ప్రాథమిక సమాచారం. హైదరాబాదు నుండి పాస్టర్ ప్రవీణ్ పగడాల మధురపూడి విమానాశ్రయంలో దిగి,వ్యక్తిగత పనుల నిమిత్తం బైక్ పై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం బైక్ ను ఢీకొట్టడంతో సంఘటనా స్థలంలోనే ఆయన మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నగరంలోని పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాలను ఒక పథకం ప్రకారం హత్య చేశారన్నారు. రోడ్డు ప్రమాదం కాదని, ఒక పక్కా ప్రణాళికతో మర్డర్ చేశారని ఆరోపించారు. సమగ్ర దర్యాప్తు జరపాలని పాస్టర్లు,పలు క్రైస్తవ సంఘాలు డిమాండు చేశారు. ఈ సంఘటనపై రాజానగరం పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## హీరామండి బ్యూటీ స్టన్నింగ్ లుక్

బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌తో సంజీదా షేక్ పేరు మార్మోగింది. ఈ బ్యూటీ అద్భుతమైన అభినయం, హావభావాల గురించి యువతరంలో చర్చ సాగింది. వేశ్య పాత్రలో సంజీదా అభినయానికి వందశాతం మార్కులు వేసారు. బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. ఇంతకుముందు హృతిక్ ఫైటర్‌లోను ఈ భామ నటించింది. తైష్ (2020), కాళీ ఖుహీ (2020) లాంటి చిత్రాల్లోను నటించింది. మరోవైపు సంజీదా వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత ఫ్యాబ్ లుక్ మ్యాగజైన్ కవర్ పేజీపై తాజాగా ఈ బ్యూటీ అదిరిపోయే ఫోజులిచ్చింది. సంజీదా బోల్డ్ గా తన అందాలను ఎలివేట్ చేసింది. పర్పుల్ కలర్ డిజైనర్ ఫ్రాక్ ని ధరించిన సంజీదా.. కిల్లర్ లుక్‌తో కట్టి పడేస్తోంది. ఈ గౌన్ థై స్లిట్ ఎలివేషన్ తన ఆకర్షణను పెంచింది. ఇక తన మెడలో ఉన్న ఆ డిజైనర్ చైన్ అంతే ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ చేస్తున్నారు. 2024లో హీరామండితో గుర్తింపు పొందాక, 2025లో తన కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఉత్సాహంతో కనిపిస్తోంది. టీవీ కోసం పని చేస్తున్నప్పుడు లీడ్ క్యారెక్టర్స్ మాత్రమే చేయాలనుకున్నానని, నాలో పురోగతిని చూసిన తర్వాత నమ్మకంగా ఉన్నానని తెలిపింది. ప్రయోగాలు చేసినా మెప్పించగలననే నమ్మకం పెరిగిందని సంజీదా ఇటీవలి ఇంటర్వ్యూలో అన్నారు.ం

## జాట్‌లో ఇస్మార్ట్ పాప సర్ ప్రైజ్

బాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన యాక్షన్ మూవీ 'జాట్'లో ఒక్కొక్కటిగా ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ బైటకు వస్తున్నాయి. బాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన యాక్షన్ మూవీ 'జాట్' లో ఒక్కొక్కటిగా ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ బైటకు వస్తున్నాయి. సన్నీ డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి ఇప్పటికే భారీ క్రేజ్ ఏర్పడింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు థమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో క్రేజీ విలన్‌గా రణ్‌దీప్ హుడా లుక్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు, ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ట్రేండింగ్ లో నిలిచింది. సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా, వినీత్ కుమార్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. బాక్సాఫీస్ వద్ద సన్నీ డియోల్ కి ఇది ఓ మాస్ రీ ఎంట్రీ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. తాజా అప్‌డేట్ ప్రకారం టాలీవుడ్ ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటెమ్ సాంగ్ లో నటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చిత్ర బృందం ఒక స్పెషల్ మాస్ నెంబర్ రూపొందించిందట. బాలీవుడ్ స్టార్ హీరో మూవీగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నభా కనిపించడం ఆమె కెరీర్‌కి కొత్త దిశగా మారవచ్చునన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇస్మార్ట్ శంకర్ అనంతరం ఆమెకు సరైన సక్సెస్ రాలేదు. దీంతో ఈ స్పెషల్ సాంగ్ ద్వారా అటు బాలీవుడ్‌లో, ఇటు సౌత్‌లో తిరిగి ఫోకస్ లోకి వచ్చేందుకు ఇది బెస్ట్ ఛాన్స్ కావొచ్చని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. కరోనా తర్వాత ఒకసారి రోడ్డు ప్రమాదానికి గురై సినిమాల నుంచి బ్రేక్ తీసుకున్న నభా, ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది.





### ఇండియా షేక్ అయ్యేలా
## ఐకాన్ స్టార్‌తో త్రివిక్రమ్!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో త్రివిక్రమ్ ఓ సినిమా తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఇది ఓ మైథలా జికల్ స్టోరీ అని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. అయితే ఇంత వరకూ దీనిపై ఎలాంటి అధికారిక సమా చారం లేదు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రాజెక్ట్ గురించి నిర్మాత నాగవంశీ అధికారిక సమాచారం అందించారు 'సీనియర్ ఎన్టీఆర్ టైమ్ నుంచి మైథలాజికల్ సినిమాలకు పెట్టింది పేరు. ప్రస్తుతం ఎందుకనో ఆ జానర్ లో సినిమాలు తగ్గాయి? అన్న ప్రశ్నకు తెలుగులో మైథలాజికల్ సినిమాలు తీయకపోవడానికి కారణం నాకు తెలియదు. కానీ అల్లు అర్జున్- త్రివిక్రమ్ గారి సినిమా మైథలాజికల్ స్టోరీ. భారతదేశం అంతా ఆశ్చర్యపో యేలా ఉంటుంది. రామాయాణం, మహాభారతం వంటి ప్రసిద్ధ ఇతిహాసాల మీద కాకుండా ఎవరికీ తెలియని మైథలాజికల్ కథను ఆధారంగా చేసుకున్నాం.ఇది పాన్ వరల్డ్ స్థాయిలో ఉంటుంది. పురాణాల్లో ఎవరికీ తెలియని ఓ గాడ్ కథ. ఆ గాడ్ పేరు విన్నా ఆయన వెనుక ఉన్న కథ ఎవరికీ తెలియదు. దాని ఆధారంగానే మేము సినిమాను రూపొందిస్తున్నాం' అన్నారు. దీంతో ఈ సినిమాపై అధికారికంగా క్లారిటీ వచ్చేసింది. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రారంభ మవుతుంది? అన్నది రివీల్ చేయలేదు. భారీ విజువల్ ఎఫెక్ట్స్ ఉన్న చిత్రమిది. ఫస్ట్ క్లాస్ టెక్నీషియన్లను రంగంలోకి దించుతున్నారు. ఈ చిత్రాన్ని హాసిని-హారికా క్రియేషన్స్ నిర్మిస్తుంది. గీతా ఆర్ట్స్ సమర్పిస్తుంది.

### హిట్ అయితే
## ఎవరూ ఆపలేరు



టాలీవుడ్‌లో ఈమధ్య కాలంలో టాలీవుడ్‌లో ఎక్కువగా వినిపిస్తున్న నిర్మాత సూర్యదేవర నాగవంశీ. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో వరుసగా సినిమాలను నిర్మిస్తున్న నాగవంశీ తాజాగా మ్యాడ్ స్క్వేర్ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా విడుదల నేపథ్యంలో తిరుమల శ్రీవారిని నాగవంశీ దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం నాగ వంశీ మీడియాతో మాట్లాడారు. తమ బ్యానర్‌లో నిర్మాణం జరిగిన మ్యాడ్ స్క్వేర్ సినిమా విడుదల నేపథ్యంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చినట్లు పేర్కొన్నాడు. తమ బ్యానర్ నుంచి రాబోతున్న ఈ సినిమా మరో విజయాన్ని సొంతం చేసుకుంటుందనే విశ్వాసంను నాగవంశీ వ్యక్తం చేశాడు. ఇంకా నాగవంశీ మాట్లాడుతూ పైరసీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పెద్ద సినిమాలకు పైరసీ అనేది పెద్ద తలనొప్పిగా మారిందని చెప్పుకొచ్చాడు. అయితే సినిమా హిట్ అయితే ఈ మధ్య పైరసీ వల్ల ఇబ్బంది కలగడం లేదని చెప్పుకొచ్చాడు. సినిమాకు హిట్ టాక్ వస్తే ప్రేక్షకులు థియేటర్‌కి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సినిమాకు నెగటివ్ టాక్ వస్తే అప్పుడు పైరసీ చూస్తారని నాగ వంశీ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పైరసీ వల్ల నిర్మాతలకు భారీ నష్టం అన్నారు. సినిమా హిట్ అయినప్పుడు పైరసీ మాత్రమే కాకుండా ఎవరూ ఆపలేరు అనేది నాగవంశీ అభిప్రాయం. ప్రేక్షకులు థియేటర్‌కి హిట్ టాక్ వచ్చిన తర్వాతే వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారని నాగవంశీ మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చు. మొన్న సంక్రాంతికి బాలకృష్ణతో నిర్మించిన డాకు మహారాజ్ సినిమాను తీసుకు వచ్చారు. ఆ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమా ముందు డాకు మహారాజ్ సినిమా వసూళ్లు నిలవలేదు. రాంగ్ టైమింగ్‌లో డాకు మహారాజ్ విడుదల అయిందనే టాక్ వచ్చింది. వసూళ్ళ పరంగా తక్కువే అయినా ఓటీటీ రైట్స్ ఇతర రైట్స్ ద్వారా సితార ఎంటర్‌టైన్మెంట్స్ భారీగానే లాభాలు దక్కించుకుందని టాక్. ఆ విషయం పక్కన పెడితే ప్రస్తుతం సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో పది సినిమాలకు మించి నిర్మాణంలో ఉన్నాయి. మరో అయిదు ఆరు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఒక వైపు వందల కోట్ల బడ్జెట్ సినిమాలను నిర్మిస్తున్న వీరు చిన్న సినిమాలను నిర్మిస్తూ వస్తున్నారు. మ్యాడ్ సినిమాతో సూపర్ హిట్ సొంతం చేసుకున్న నిర్మాత నాగవంశీ వెంటనే సీక్వెల్‌ను ప్లాన్ చేశాడు. మ్యాడ్ స్క్వేర్ అంటూ ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. డీజే స్క్వేర్ తో హిట్ దక్కించుకున్న నాగవంశీ మరో స్క్వేర్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కథల ఎంపిక విషయంలో నాగ వంశీ వైవిధ్యభరితంగా ఆలోచిస్తారనే టాక్ ఉంది. తెలుగు సినిమాలను నిర్మించడం మాత్రమే కాకుండా ఇతర భాషల సినిమాలను డబ్ చేసి తెలుగులో రిలీజ్ చేసిన విషయం తెల్సిందే. మొత్తానికి టాలీవుడ్‌లో మోస్ట్ యాక్టివ్ నిర్మాతగా నాగ వంశీ ఉన్నారు.

## హొయలు పోతున్న స్పై బ్యూటీ



తమిళ ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం పూర్తి అయింది. 'కాదలిల్ సోదప్పువదు యెప్పడి' సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా కోలీవుడ్‌లో అడుగు పెట్టిన ఐశ్వర్య మీనన్ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. 2013 నుంచి వరుసగా సినిమాలు చేస్తూ వస్తున్న ఈ అమ్మడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో నిఖిల్ హీరోగా నటించిన 'స్పై' సినిమాలో నటించింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో హిట్ కాకపోవడంతో పెద్దగా ఆఫర్లు రాలేదు. స్పై సినిమా సమయంలోనే ఈమెకు 'భజే వాయు వేగం' సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా కూడా హిట్ కాలేదు. కానీ నటిగా ఐశ్వర్య మీనన్ కు మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. సోషల్ మీడియా ద్వారా ఈమె షేర్ చేసే అందమైన ఫోటోలతో తమిళ్‌లోనే కాకుండా తెలుగులోనూ మంచి గుర్తింపు, ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎక్కువ మంది అభిమానులను సొంతం చేసుకుంది. హీరోయిన్‌గా బిజీగా లేకున్నా, స్టార్ హీరోలతో సినిమాలు చేసే అవకాశాలు దక్కకున్నా దాదాపుగా 3.3 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఈమె స్కిన్ షో ఫోటోలతో పాటు రెగ్యులర్ క్యూట్ పిక్స్‌ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. సిల్వర్ కలర్ టాప్‌ను ధరించి, బ్లాక్ డ్రెస్‌తో కన్నుల విందు చేసింది. ఆకట్టుకునే ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సాధారణంగా స్కిన్ షో ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. కానీ ఈ అమ్మడి ఫోటోలు పెద్దగా స్కిన్ షో చేయకుండానే వైరల్ అవుతూ ఉంటాయి. ఈ స్పై బ్యూటీ తెలుగులో మరిన్ని సినిమాలు చేయాల్సిన అవసరం ఉందంటూ నెటిజన్స్ కొందరు కామెంట్ చేస్తున్నారు. స్కిన్ షో మాత్రమే కాకుండా నటన విషయంలోనూ ఐశ్వర్య మీనన్ మంచి మార్కులు దక్కించుకుంది. అయినా లక్ కలిసి రావడం లేదు. తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన ఐశ్వర్య మీనన్ అక్కడే ఉన్న వెల్లలార్ మెట్రిక్యులేషన్ స్కూల్‌లో ఉన్నత విధ్యను అభ్యసించింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com